సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 05 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 32/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఏపీ ఇంటర్ విద్యార్థులకు నిరాశ.. వేసవి సెలవులు తగ్గింపు..!



# ముందడుగు..!!

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం..
- సహాయక చర్యల్లో కీలక పురోగతి
- కన్వేయర్ బెల్ట్ పనిచేస్తుండటంతో బురద,
- మట్టి తొలగింపు పనులు వేగవంతం
- దాదాపు 6 వేల క్యూబిక్ మీటర్ల
- పూడికను తొలగించాలి

**దోమలపెంట:** నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాంకేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచేస్తుండటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి. 200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మంది జాడ గుర్తించలేకపోయారు. దాదాపు 6 వేల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.



..2వ పేజీలో

## అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి..
## ఆలయాలు నిర్మిస్తాం..

స్థలం కేటాయించండి: తితిదే ఛైర్మన్

## చేసిన పాపాలు వెంటాడటం వల్లే వారు అసెంబ్లీకి...
# రాలేకపోతున్నారేమో..!!

ఎంత క్లిష్ట పరిస్థితుల్లో బడ్జెట్ వచ్చిందనేది అందరూ గుర్తించారు

- కానీ, అసెంబ్లీకి రాని శాసనసభ్యులు మాత్రం బయట ఉండి విమర్శలు చేస్తున్నారు
- కొందరు సభకు రాకుండా ఉన్నవి లేనివి కల్పించి ప్రచారం చేస్తున్నారని ధ్వజం
- గత లోపాలు ఎత్తి చూపుతారనే శాసనసభకు ముఖం చాటేస్తున్నారు...
- రాష్ట్రంలో ఐదేళ్లపాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారు..
- విలువలు వదిలేసి ప్రతిపక్షాల గొంతు నొక్కడంపైనే దృష్టిపెట్టారు
- పేదోడి బువ్వ లాక్కున్నందునే వారు 11 స్థానాలకు పరిమితమయ్యారు
- వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని చెబుతున్నారు..
- గతంలోనే ప్రాజెక్టు పూర్తయింది.. జాతికి అంకితం చేసినట్లు ప్రచారం
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



2 లో

**అమరావతి :** ఎంత క్లిష్ట పరిస్థితుల్లో బడ్జెట్ వచ్చిందనేది అందరూ గుర్తించారు. కానీ, అసెంబ్లీకి రాని శాసనసభ్యులు మాత్రం బయట ఉండి విమర్శలు చేస్తున్నారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా నేతల తీరుపై మండిపడ్డారు. కొందరు సభకు రాకుండా ఉన్నవి లేనివి కల్పించి ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చేసిన పాపాలు వెంటాడటం వల్లే వారు అసెంబ్లీకి రాలేకపోతున్నారేమోనన్నారు. "గత లోపాలు ఎత్తి చూపుతారనే శాసనసభకు ముఖం చాటేస్తున్నారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారు. విలువలు వదిలేసి ప్రతిపక్షాల గొంతు నొక్కడంపైనే దృష్టిపెట్టారు. పేదోడి బువ్వ లాక్కున్నందునే వారు

## మహిళల రక్షణ కోసం..
# 'శక్తి' యాప్

మండలిలో ప్రకటించిన మంత్రి అనిత

- మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు 'శక్తి' యాప్‌ను తీసుకొస్తున్నాం
- మహిళా దినోత్సవం రోజున ఈ యాప్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారు
- గత ప్రభుత్వం దిశ చట్టానికి చట్టబద్ధత కల్పించిందో లేదో గుండెలపై చేయి వేసుకొని చెప్పాలి

మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు, పని ప్రదేశాలలో వారికి రక్షణ కల్పించేందుకు కొత్తగా 'శక్తి' యాప్‌ను తీసుకొస్తున్నామని ఏపీ హెూంశాఖ మంత్రి అనిత తెలిపారు.



మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు, పని ప్రదేశాలలో వారికి రక్షణ కల్పించేందుకు కొత్తగా 'శక్తి' యాప్‌ను తీసుకొస్తున్నామని ఏపీ హెూంశాఖ మంత్రి అనిత తెలిపారు. మహిళా దినోత్సవం రోజున ఈ యాప్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. మహిళలపై లైంగిక వేధింపులు, దిశ చట్టంపై శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం దిశ చట్టానికి చట్టబద్ధత కల్పించిందో లేదో గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని అనిత నిలదీశారు



అమరావతి ప్రాజెక్టులు..

## ఏడీసీ సీఎండీతో ప్రపంచ బ్యాంకు
# బృందం చర్చ

**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు రుణంతో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలపై అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) అధికారులతో ప్రపంచబ్యాంకు బృందం సమావేశమైంది. ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీపార్థ సారథితో బ్యాంకు ప్రతినిధులు .. రుణం మంజూరు చేస్తున్న ప్రాజెక్టు నిర్మాణాలపై చర్చించారు. ముఖ్యంగా అమరావతి నగరానికి కావాల్సిన తాగునీటి సరఫరాపై చర్చ జరిగింది. తాగునీటి సరఫరా వ్యవస్థకు చేపడుతున్న ముఖ్యమైన మౌలిక సదుపాయాల రూపకల్పనపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజధానిలో నివసించే ప్రజలకు తాగునీటి లభ్యతకు గల అవకాశాలతో పాటు, నీటిని శుద్ధి చేసి పంపిణీ చేసే వ్యవస్థపై ఏడీసీ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి టెండర్లు రూపొందించినట్లు సీఎండీ.. బ్యాంకు ప్రతినిధులకు స్పష్టం చేశారు.

..2వ పేజీలో

## స్కూల్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

ఒంటిపూట బడులకు ముహూర్తం ఫిక్స్!

తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎండలు హడలెత్తిస్తున్నాయి.

## తెలుగు రాష్ట్రాలకు గుడ్‌న్యూస్..!!
## అభయారణ్యంలో ఎలివేటెడ్ కారిడార్‌కు..
# కేంద్రం గ్రీన్ సిగ్నల్..!!

తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-శ్రీశైలం-నంద్యాల ప్రాంతాలకు ప్రయాణించేవారికి గుడ్‌న్యూస్. ఈ మార్గంలో కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి రానుంది. ఈ కారిడార్ పూర్తయితే.. తెలంగాణ-ఏపీ మధ్య ప్రయాణం 45 నిమిషాలు తగ్గనుంది.

ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు

- శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు
- 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి..
- నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది
- టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి
- ఈ రహదారి నిర్మాణానికి రూ.7,700 కోట్ల ఖర్చవుతుందని అంచనా

2 లో



తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ప్రాజెక్ట్ వివరాలు..** హైదరాబాద్ టు శ్రీశైలం రోడ్ వయా నల్లమల ఫారెస్ట్ మొత్తం 62 కిలోమీటర్ల మేర అభయారణ్యంలో 30 అడుగుల ఎత్తులో ఈ కారిడార్ నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణానికి రూ.7,700 కోట్ల ఖర్చవుతుందని అంచనా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి శ్రీశైలం వరకు కారిడార్ వెళ్తుంది. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో ప్రత్యేక ఆకర్షణగా ఐకానిక్ వంతెనను కూడా నిర్మించనున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి 370 ఎకరాల భూమి అవసరం. వన్యప్రాణులకు ఇబ్బందులు లేకుండా.. వృక్ష సంపదకు నష్టం కలుగకుండా భూసేకరణకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తయి.. అందుబాటులోకి వస్తే.. ప్రయాణ ఇబ్బందులు దూరం ప్రస్తుతం రాత్రి వేళల్లో అభయారణ్యంలో వాహనాలపై నిషేధం ఉంది. 30 అడుగుల ఎత్తులో ఉండే కారిడార్ వల్ల.. ఆ నిషేధాన్ని ఎత్తివేయవచ్చు. 30 అడుగుల ఎత్తులో కారిడార్ ఉండడం వల్ల.. వన్యప్రాణులకు రోడ్డు ప్రమాదాల నుంచి భద్రత కలుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాంతం

సూర్య



# స్కూల్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## ఒంటిపూట బడులకు ముహూర్తం ఫిక్స్!

**తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమైనాయి. మరో వారం రోజుల్లో అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు పెట్టే అవకాశం ఉంది. అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఎండల తీవ్రంగా నానాటికీ పెరుగుతుంది. మార్చి ప్రారంభం ముందు నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉంటాయన్న నేపథ్యంలో ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది..**

**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎండలు హడలెత్తిస్తున్నాయి. ఉదయం 8 గంటల నుంచే బానుడు భగభగలాడుతున్నాడు. దీంతో సామాన్యులు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఇక ఇప్పటికే రంజాన్ పండగ నేపథ్యంతో తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమైనాయి. మరో వారం రోజుల్లో అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు పెట్టే అవకాశం ఉంది. అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఎండల తీవ్రంగా నానాటికీ పెరుగుతుంది. మార్చి ప్రారంభం ముందు నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలకు మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే ప్రణాళికలు కూడా సిద్ధం చేసింది. అయితే ఎండల తీవ్ర పెరుగుతున్నందున ఒంటిపూట బడులను మార్చి మొదటి వారం నుంచే నిర్వహించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు. దీంతో మార్చి 15 నుంచే ఒంటి పూట బడులు ప్రారంభమయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. మరోవైపు మునుపెన్నడు లేనివిధంగా ఈ సారి ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ కూడా హెచ్చరిస్తోంది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత సాధారణం కంటే అధికంగా ఉంటుందని, వడగాలులు కూడా తీవ్రంగా ఉంటాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేస్తోంది.




వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.. ఒంటిపూట బడులు వీలైనంత త్వరగా ప్రారంభించాలనే ఆలోచనలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఉన్నాయి. కాగా గతేడాదిలో మార్చి 18వ తేదీ నుంచి ఏపీలో ఒంటి పూట బడులు ప్రారంభమయ్యాయి. అయితే ఈసారి మార్చి 15వ తేదీ నుంచే ప్రారంభించే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వస్తే.. 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. దీంతో ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకే తరగతులు నిర్వహించే అవకాశం ఉంటుంది.

### తెలుగు రాష్ట్రాలకు గుడ్‌న్యూస్..!!
### అభయారణ్యంలో ఎలివేటెడ్ కారిడార్‌కు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్



**(మొదటిపేజి తరువాయి)** రవాణా, పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఫ్లైఓవర్ మధ్యలో వాహనాలు ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ సూచించింది. లైటింగ్ అధికంగా ఉంటే వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. మొత్తంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేవాళ్లతో పాటు, ఏపీకి వెళ్లేవాళ్లకు కూడా ఈ కారిడార్ వల్ల సమయం కలిసి వస్తుంది.

### చేసిన పాపాలు వెంటాడటం వల్లే వారు

# అసెంబ్లీకి రాలేకపోతున్నారేమో

**(మొదటిపేజి తరువాయి)** 11 స్థానాలకు పరిమితమయ్యారు. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని చెబుతున్నారు.. కానీ, గతంలోనే ప్రాజెక్టు పూర్తయింది.. జాతికి అంకితం చేసినట్లు ప్రచారం చేశారు. పూర్తయిన ప్రాజెక్టుకు ఏం కేటాయింపులు చేయాలి? ఇదేం ద్వంద్వ వైఖరి?"అని మంత్రి ప్రశ్నించారు.

# నంద్యాల జిల్లాలో ఆర్టీసీ బస్సు

### బోల్తా.. 20 మందికి గాయాలు

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కలవటాల సమీపంలో ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. బస్సు జమ్మలమడుగు నుంచి తాడిపత్రికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు




చేసుకుంది. డ్రైవర్, కండక్టర్ సహా 20 మందికి గాయాలయ్యాయి. వీరిని బనగానపల్లి, అవుకు, కొలిమిగుండ్ల ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రాణాపాయం తప్పినట్టుగా వైద్యులు తెలిపారు. ప్రమాద సమయంలో డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతున్నారని, తాము వద్దని వారించినా వినలేదని ప్రయాణికులు తెలిపారు.

### అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి...

# ఆలయాలు నిర్మిస్తాం..

### స్థలం కేటాయించండి: తితిదే ఛైర్మన్



**తిరుమల :** దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. "దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. కోట్లాది మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి" అని లేఖలో పేర్కొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో

# కూటమి హవా..

### ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల హవా. కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపొందారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో పేరాబత్తుల రాజశేఖరం ఆధిక్యంలో కొనసాగుతున్నారు.**

కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది రౌండ్లకు గానూ, ఏడో రౌండ్‌లోనే మేజిక్ ఫిగర్ దాటేశారు. మంగళవారం తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో చివరి రౌండ్ పూర్తయ్యే సరికి 82,319 ఓట్ల ఆధిక్యత సంపాదించారు. ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉండగానే మేజిక్ ఫిగర్ దాటారు. 82,319 ఓట్ల మెజారిటీతో ఆలపాటి రాజా భారీ విజయం సాధించారు. ఆయనకు లక్షా 45 వేల 57 ఓట్లు పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి %ాణఖీ% అభ్యర్థి లక్ష్మణరావుకు 62 వేల 737 ఓట్లు వచ్చాయి. మొత్తం 2 లక్షల 41 వేల 544 ఓట్లు పోలయ్యాయి. అందులో 26 వేల 676 ఓట్లు చెల్లనివిగా తేల్చారు. ఆలపాటి విజయంతో కూటమి కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపొందారు. ఇక్కడ మేజిక్ ఫిగర్ 10,068 ఓట్లు కాగా.. ఆయనకు 12,035 ఓట్లు వచ్చాయి. దాంతో ఆయన గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో మొదటి రౌండు పూర్తయ్యేసరికి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఆధిక్యత సంపాదించారు. దీంతో రెండు పట్టభద్రుల స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు సత్తాచాటారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా పూర్తయిందని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

### పరీక్షల వేళ పోలీసుల...

# సంచలన నిర్ణయం..

### ఇకనుంచి డీజే సౌండ్స్ పెడితే జైలుకే..

**పరీక్షల వేళ వరంగల్ నగరంలో పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు.. డీజే సౌండ్స్ ఉపయోగిస్తే పోలీస్ మార్క్ ఉంటుందని, శబ్ద కాలుష్యం సృష్టించే వారిపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఒకవైపు శుభకార్యాలు - మరోవైపు పరీక్షల పరేషాన్ వేళ డీజే సౌండ్స్ పై పోలీసులు నిషేధం విధిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.**

పరీక్షల వేళ వరంగల్ నగరంలో పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు.. డీజే సౌండ్స్ ఉపయోగిస్తే పోలీస్ మార్క్ ఉంటుందని, శబ్ద కాలుష్యం సృష్టించే వారిపై



క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఒకవైపు శుభకార్యాలు %-% మరోవైపు పరీక్షల పరేషాన్ వేళ డీజే సౌండ్స్ పై పోలీసులు నిషేధం విధిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నిర్ణయం పట్ల ప్రజల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం (మార్చి 5) నుంచి ప్రారంభం కానున్నాయి.. పదవ తరగతి పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి.. విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్న వేళ డీజే సౌండ్స్ మోతలు ఊహించిన విధంగా ఇబ్బందులు కలిగిస్తున్నాయి.. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీసులు డీజే సౌండ్ పై నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై నగరంలో డీజే సౌండ్స్ పై ఖాకీ మార్క్ ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.. పెళ్లి వేడుకలు, ఇతర శుభకార్యాలు, ర్యాలీలలో డీజే సౌండ్స్ సిస్టమ్ ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాదు డిజె సౌండ్స్ సిస్టమ్ నిర్వాహకులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు.. ఆ డీజే సౌండ్ సిస్టం కూడా సీజ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలతో పాటు ఇతర పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న వేళ వారికి డిజె సౌండ్స్ వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ప్రజల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో డీజే సౌండ్స్ పై నిషేధం విధిస్తున్నామని హెచ్చరించారు.. ఎవరైనా పోలీసులు నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ ప్రకటించారు. డిజే సౌండ్స్, ఇంకా శబ్ద కాలుష్యం విషయంలో ఏమైనా సమస్యలుంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని నందిరామ్ నాయక్ సూచించారు. కాగా.. పోలీసుల నిర్ణయంపై విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

### పోసానిని తమకు అప్పగించాలంటూ

# 3 జిల్లాల పోలీసులు పీటీ వారెంట్స్..


**పోసానిపై వరుస కేసుల నేపథ్యంలో పాటు ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న వ్యక్తులపైనా పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. దీంతో వైసీపీ నేతల్లో టెన్షన్ పెరుగుతోంది. తాజాగా నరసరావుపేట టూ టౌన్ సిఐ హేమారావు ఆధ్వర్యంలో పోసానిని తరలించేందుకు పోలీసులు వచ్చారు. కానీ అదే సమయంలో అల్లూరి జిల్లా, అనంతపురం రూరల్ పోలీసులు కూడా పోసాని కోసం పీటీ వారెంట్లతో వచ్చారు. దీంతో...**



ఒకదాని తర్వాత ఒకటి.. రప్పా.. రప్పా.. కేసులు వెంటాడుతూనే ఉన్నాయ్..! చూస్తుంటే త్వరలోనే పోసాని కృష్ణమురళికి కంప్లీట్ ఏపీ యాత్ర తప్పేలా లేదు..! ఎక్కడికక్కడ కేసులు ఉండడంతో.. %ూ% వారెంట్‌లపై ఆయన్ను ఆయా %ూా%లకు తీసుకెళ్లబోతున్నారు. ఇప్పుడు రాజంపేట జైలు నుంచి ఆయన్ను నరసరావుపేట తరలిస్తున్నారు. ఇంకా చాలా చోట్ల వారెంట్లు రెడీ అవుతున్నట్టు కనిపిస్తోంది..! రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట. మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూరు?డు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు.

### కమలాపూర్‌లో వానరాలు వర్సెస్ గ్రామస్థులు

**ఆ గ్రామంలో మనుషులు, వానరాల మధ్య యుద్ధమే నడుస్తోంది. పగలు, రాత్రి తేడాతెలియకుండా వానరాలను తరిమికొట్టడంలో గ్రామస్థులు బిజీగా ఉంటున్నారు. కర్రలు పట్టుకుని గస్తీ తిరుగుతున్నారు. డప్పులు, అరుపులతో వానరాలను బెదరగొడుతున్నారు.**




నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం కమలాపూర్ వాసులు వానరాలతో తల్లడిల్లుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల సంఖ్యలో కోతులు వనం విడిచి ఆ ఊరి జనంపై పడుతున్నాయి. ఇండ్లు, పంట పొలాలను ధ్వంసం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అడ్డొచ్చినవారిపై మీదపడి దాడులు చేస్తున్నాయి.

**గస్తీ బృందాల ఏర్పాటుచేసిన గ్రామాభివృద్ధి కమిటీ...** కోతుల బెడద నుంచి కాపాడుకునేందుకు ఆ గ్రామస్థులు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గస్తీ బృందాలను ఏర్పాటు చేసుకున్నారు గ్రామస్థులు. గ్రామంలో ఎక్కడైనా కోతుల గుంపు కనిపించినవెలంటనే సమాచారం చేరవేసేందుకు వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేసుకున్నారు. ఈ గస్తీ బృందాలు కర్రలు పట్టుకుని, కోతుల వెంటపడి మరీ గ్రామం నుంచి తరిమేస్తున్నాయి.

# ఏపీ ఇంటర్ విద్యార్థులకు నిరాశ.. వేసవి సెలవులు తగ్గింపు..!

**వేసవి సెలవులను తగ్గించడం కూడా రాష్ట్రంలో %జదీూజు% నమూనాను ప్రవేశపెట్టాలనే ప్రభుత్వ వ్యూహంలో ఒక భాగం. వచ్చే విద్యా సంవత్సరం నుండి మొదటి సంవత్సరం తరగతులతో పాటు రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులు కూడా ఏప్రిల్ 1న ప్రారంభమవుతాయి..**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు వేసవి సెలవులను తగ్గించాలని నిర్ణయించింది. ఏప్రిల్ 23 నుండి జూన్ 1 వరకు మొత్తం 39 రోజులు మాత్రమే సెలవులు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయం చాలా మంది విద్యార్థులను నిరాశపరిచింది. ఎందుకంటే వారు తమ పరీక్షల తర్వాత సెలవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఏపీ ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుండి మార్చి 19 వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుండి మార్చి 20 వరకు నిర్వహిస్తారు. తదుపరి సంవత్సరం తరగతులు ఏప్రిల్ 1న పరీక్షల తర్వాత మధ్యలో చిన్న విరామంతో ప్రారంభమవుతాయి. గతంలో విద్యార్థులకు వేసవిలో ఎక్కువ సెలవులు ఉండేవి. ఇది సాధారణంగా పరీక్షల తర్వాత ప్రారంభమై మే చివరి వరకు కొనసాగుతుంది. కానీ ఈ సంవత్సరం విద్యార్థులు తమ సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయగలిగేలా సెలవుల సమయాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వేసవి సెలవులను తగ్గించడం కూడా రాష్ట్రంలో %జదీూజు% నమూనాను ప్రవేశపెట్టాలనే ప్రభుత్వ వ్యూహంలో ఒక భాగం. వచ్చే విద్యా సంవత్సరం నుండి మొదటి సంవత్సరం



తరగతులతో పాటు రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులు కూడా ఏప్రిల్ 1న ప్రారంభమవుతాయి. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఇది చాలా మంది విద్యార్థులను నిరాశకు గురి చేసింది. వేసవి సెలవులు తక్కువగా ఉండటంతో విద్యార్థులు తమ ప్రణాళికలను మార్చుకుని తమకు లభించే తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# దేవాలయం భూముల వేలం

### 3.90 లక్షల ఆదాయం..50 వేలకు పలికిన కొబ్బరికాయల వేలం

### ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం వేలంపూర్తి

### ఆలయం ఈవో మృత్యుంజయ శాస్త్రి

**వేములపల్లి మార్చి 04 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఆమనగల్లు గ్రామం పరిధిలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వారి ఆధీనంలో ఉన్న వ్యవసాయ భూములను రైతులకు వేలం ద్వారా ఒక సంవత్సరం కౌలుకు ఇచ్చినట్లు ఆలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి తెలిపారు శనివారం ఆలయం ఆవరణలో గ్రామ రైతుల సమక్షంలో స్వామివారి భూముల లీజు వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ఈవో మాట్లాడుతూ స్వామివారి భూములను 2025 -సంవత్సరానికి సంబంధించి ఒక సంవత్సరం పాటు స్వామివారి 21 ఎకరాల 27 గుంటల సాగుభూములు కౌలుకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్వామి వారి భూముల లీజుకు ఇవ్వడం ద్వారా 3 లక్షల 90 వేల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. అనంతరం కొబ్బరికాయల అమ్మకం వేలంను 50 వేల రూపాయలకు నార్ల అజయ్ దక్కించుకోవడం జరిగిందని అన్నారు.
**స్వామివారి భూములు దక్కించుకున్న రైతుల వివరాలు...** 1. గ్రామానికి చెందిన ముండ్ల కళ్యాణ్ భూమిని 1.71 లక్షలకు 2. ముండ్ల శివ మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమిని 55 వేలకు 3. నార్ల అజయ్ రెండు ఎకరాల 20 గుంటల భూమిని 33 వేలకు 4. పటేల్ వెంకన్న ఏడెకరాల 8 గంటల భూమిని 70 వేలకు 5. కోల సైదులు ఒక్కటి ఎకరం 21 గుంటల భూమిని 20వేలకు 6. తిరుమల అమృతయ్య ఒక ఎకరం 31 గుంటల భూమిని 41 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు.

### ఈనెల 6వతేదీన జరిగే బీసీవై పార్టీ సమావేశాన్ని

# జయప్రదం చేయండి

**హొళగుంద మార్చి 04 సూర్య న్యూస్:** ఈనెల 6వ తేదీన విజయవాడలోనే ఎన్టీఆర్ కాలనీ ఎన్హెచ్ 16 సర్వీసు రోడ్డులో జరిగే బీసీవై పార్టీ సమావేశాన్ని జయప్రదం




చేయాలని బీసీవై పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంటు ఇంచార్జి ఎల్లార్తి అర్జున్ వాల్మీకి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ బీసీవై పార్టీ బలోపేతం చేయడానికి మరియు రాష్ట్రంలో ఉన్న ఎక్కువ శాతం బీసీల అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో బీసీలు ముఖ్యమంత్రి కావాలనే గొప్ప దృఢ సంకల్పంతో బీసీ నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ విజయవాడలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారని ఈ సమావేశానికి అన్ని బీసీ వర్గాల వారు సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా నుండి ఈ సమావేశానికి ఎక్కువ మొత్తంలో యువకులందరూ హాజరై బీసీల ఐక్యతను చాటి చెప్పాలని అంతేకాకుండా బీసీవై పార్టీ నుంచి బాధ్యతలను తీసుకొని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు యువకులు నాయకులుగా ఎదగాలని ఆయన కోరారు.

### 11వ వార్డులో డ్రైనేజ్ పనులను పర్యవేక్షించిన

# కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి

**హిందూపురం మార్చి 04 సూర్య న్యూస్** స్థానిక పురంమున్సిపాలిటీ లొని 11వ వార్డు మోడల్ కాలనీ నందు వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి చొరవతో శానిటేషన్ పనులు



చేయడం జరిగినది .ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి దగ్గరుండి గత నాలుగు రోజులుగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ పనులను చేయించడం జరిగినది. ఈ సందర్భంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొరకు జెసిబి యంత్రం మరియు ట్రాక్టర్లను కేటాయించి వార్డు అభివృద్ధికి కృషిచేసిన మున్సిపల్ ఎన్డీఏ చైర్ పర్సన్ డి. ఈ .రమేష్ కి మరియు కమిషనర్ సంఘం శ్రీనివాసులు కి, శానిటేషన్ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు, సిబ్బందికి వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తారని అనునిత్యం ప్రజాసేవలో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ రమేష్,రమేష్ బాబు, శ్రీనివాసులు, అశోక్, నాగేంద్ర, నరసింహ, అశ్వర్థ, మంజు,రవి,వినయ్, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### టిడిపి బలోపేతానికి మాజీ కార్పొరేటర్ వీరంకి

# డాంగే కుమార్ ఎనలేని కృషి

### ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో

### మాజీ కార్పొరేటర్ వీరంకి 10వ వర్ధంతి కార్యక్రమం

**విజయవాడ ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** బిసి నాయకుడు, మాజీ కార్పొరేటర్ వీరంకి డాంగే కుమార్ 10వ వర్ధంతి కార్యక్రమం గురునానక్ కాలనీలోని విజయవాడ



పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం జరిగింది. ముందుగా వీరంకి డాంగే కుమార్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన వీరంకి డాంగే కుమార్ మూడు సార్లు తెలుగుదేశం పార్టీ నుంచి కార్పొరేటర్ గా గెలిచి పార్టీ బలోపేతం చేయటంతో పాటు, డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్య పరిష్కారం కృషి చేసేవాడని కొనియాడారు.ప్రతి క్షణం డివిజన్ అభివృద్ధి కోసం , పార్టీ కార్యకర్తల అండగా వుండే డాంగే వంటి నాయకుడు లేకపోవడం పార్టీకి, డివిజన్లోని కార్యకర్తలకు తీరం లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిసి గౌడ సాధికారత కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెటేటి రామ్మోహన్, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి నాయకులు మాగంటి నరసింహా చౌదరి, డాక్టర్ సంకె విశ్వనాథం, అబీద్ హుస్సెన్, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జునయాదవ్, యు.వి. శివాజీ, బిసి నాయకులు పట్నాల హరిబాబు లతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ వికసిత ఫౌండేషన్ సంయుక్తంగా

# మహిళా దినోత్సవ వారోత్సవాలు

**ప్రొద్దుటూరు మార్చి 04 సూర్య న్యూస్ :** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మెడికల్ క్యాంప్ కడప జిల్లా పోలీస్ శాఖ వారు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ, వికసిత ఫౌండేషన్ సంయుక్తంగా కలిసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు డిఎస్పి పి భావన ముఖ్య అతిథిగా విచ్చేసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్, డాక్టర్ పద్మజ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ నజ్మా బీజన్, డాక్టర్ సుజాత ఈ మెగా క్యాంప్ నందు వచ్చినటువంటి మహిళ మణులకు వారి వారి వ్యాధి సంబంధిత చికిత్స నిమిత్తం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ డిఎస్పి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి విద్య వైద్య ఆరోగ్య రక్షణ వాణిజ్య వంటి అనేక విభాగాల్లో కూడా ముందంజలో ఉండి అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు.డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపును అందరూ సద్వినియోగపరుచుకోవాలని మహిళలు వారి యొక్క సమస్యలపై పోరాడి తమ కాళ్ళపై తాము






నిలబడేలా మనోధైర్యంతో ముందుకు రావాలని తెలిపారు.ఈ మెగా క్యాంపుకు విచ్చేసిన డాక్టర్లకు మరియు డిఎస్పి కి వికసితా ఫౌండేషన్ ఫౌండర్ శూలం లక్ష్మీదేవి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఈ సందర్భంగా కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ మహిళలు స్వతహాగా శక్తివంతులు వారి యొక్క మనోధైర్యం ఓపికతో ఎన్నో విజయాలు సాధించగలరని వారికి ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు డిఎస్పీ కి స్వాగతం పలికారు . ఈ మెడికల్ క్యాంప్ నందు ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న 118 మంది మహిళలు ఈ మెడికల్ క్యాంపు నందు పాల్గొని డాక్టర్లను సంప్రదించారు.ఈ కార్యక్రమము లో డాక్టర్ మహి,లక్ష్మీ,దేవిక, జ్యోతి,సుబ్బయ్య,కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల మహిళ ఉపాధ్యాయులు యన్ సి సి ట్రైనర్ దావీదు .పాల్గొన్నారు.

### సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం

**హిందూపురం మార్చి 04 సూర్య న్యూస్** స్థానిక సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో 213 వ రోజు 350 మందికి నిత్య అన్న సంతర్పణ చేయడం



జరిగింది. మంగళవారం సేవాకర్తలు ఎస్ ఏ .రాజు జ్ఞాపకార్థం వారి కుమారులు ఎస్సార్ మహేష్, రాజ్యలక్ష్మి కుమార్ సేవాకర్తలు, వారికి వారి కుటుంబానికి శ్రీ క్షేత్రం కైవారం తాత ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటున్నాం అలాగే మారుతి టీచర్ 500రూపాయలు ఇవ్వడం జరిగింది. వారికి వారి కుటుంబానికి శ్రీ క్షేత్రం కైవారం తాతఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటున్నామని సమితి అధ్యక్షుడు రవి శంకర్ పేర్కొన్నారు.

### బెస్తపల్లి అరుంధతి వాడలో

# వర్క్ ఫ్రం హెూం కార్యక్రమం




**రైల్వే కోడూరు మార్చి04 సూర్యా న్యూస్:** పెద్ద ఓరం పాడు గ్రామపంచాయతీ బెస్తపల్లి అరుంధతి వాడ గ్రామంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంపీడీవో మల్రెడ్డి ఆదేశానుసారంగా వీఆర్వో గోపాల్ కృష్ణం రాజు, వీఆర్ఏ నాగభూషణం వర్క్ ఫ్రం హెూం కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని కుటుంబ సామాజిక స్థితిగతులపై ఇంటింట సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు.

### రోడ్డుపనులను పరిశీలించిన...

# మునిసిపల్ చైర్మన్ డి .ఈ. రమేష్ కుమార్

**హిందూపురం మార్చి04సూర్య న్యూస్** స్థానిక శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మంగళవారం 8 వ



వార్డు శ్రీకంఠపురం నందు జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి నాణ్యత కలిగిన మెటీరియల్స్ ను ఉపయోగించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గిరి, టీడీపీ నాయకులు నవీన్, శ్రీకంఠపురం సాగు నీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, లింగప్ప, మిత్ర వాటర్ ప్లాంట్ ప్రోప్రైటర్ లక్ష్మీ నారాయణ, మున్సిపల్ డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. ధీరజ్ సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బాల సాయి విద్యార్థుల ప్రభంజనం



**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం మార్చి 04సూర్య న్యూస్** మచిలీపట్నం శ్రీ బాల సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ కుందేటి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రిన్సిపల్ పి జగదీష్ బాబుతో కలిసి విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ది20-2- 2025వ తేదీన ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులు గుంటూరులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్ నందుఉమ్మడికృష్ణ,గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి విద్యార్థులు ఆన్లైన్ పరీక్షకు హాజరు కాగా, మచిలీపట్నంకు చెందిన108మంది బాలసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు హాజరయి 55 మంది ఇంటర్వ్యూకు ఎంపికైనారని, మరల 21-02-2025తేదీ నిర్వహించిన ఇంటర్వ్యూలో 49 మంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించి ఉద్యోగాలు సంపాదించి చరిత్ర సృష్టించారన్నారు.

### వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్

# బేవినహళ్లి ఆనంద్ జన్మదిన వేడుకలు

**హిందూపురం మార్చి 04 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు శ్రీ వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ బేవినహళ్లి ఆనందకుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో నీరాడంబరముగా జరుపు కున్నారు. ఆయన శ్రేయోభిలాషులు -సన్నిహితులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వగ్రామం బేవినహళ్ళిలోని తన స్వగృహంలో కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో



కూటమి నాయకులు ,కార్యకర్తలు, ఆనందకుమార్ శ్రేయోభిలాషులు, సన్నితులు, కుటుంబ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

### ఎస్ డి పి ఐ జాతీయ అధ్యక్షులు ఎంకే ఫైజి అరెస్టును...

# తీవ్రంగా ఖండించిన మండల ఎస్ డి పి ఐ నాయకులు

**హొళగుంద మార్చి 04 సూర్య న్యూస్:** ఎస్ డి పి ఏ జాతీయ అధ్యక్షులు ఎం కె ఫైజి అరెస్టును మండల ఎస్ డి పి ఐ నాయకులు తీవ్రంగా ఖండించాలని ఆలూరు ఎస్ డి పి ఐ అసెంబ్లీ అధ్యక్షులు హమీద్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అసమ్మతిని అణిచివేసేందుకు రాజకీయ ప్రత్యర్థులను అణిచి వేయడానికి అరెస్టు ప్రతీకారచర్య అని రాజకీయాలలో భాగం తప్ప మరొకటి కాదని అన్నారు. ఎస్ డి పి ఐ జాతీయ అధ్యక్షులు ఎం కె ఫైజిని ఢిల్లీలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఏ విషయం చెప్పకుండా ఈ విధంగా అరెస్టు చేయటం తగదని అన్నారు. అంతేకాకుండా తప్పుడు అభియోగాలు మోపడం మరియు ఏజెన్సీలను దుర్వినియోగం చేయడం ద్వారా ప్రజాస్వామ్య ప్రత్యర్థులను భయపెట్టడమే అని, వక్ఫ్ సవరణ




బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలో ప్రధాన స్రవంతిలో ఉన్న ఎస్ డి పి ఏ పట్ల పాలన అసహనంతో ఉందనడానికి ఈ అరెస్టు స్పష్టమైన సూచన అని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమైన ఎస్ డి పి ఐ జాతీయ అధ్యక్షుడిని తప్పుడు కేసులో అరెస్టు చేశారని ఇలాంటి అరెస్టులకు భయపడమని దేశవ్యాప్తంగా సాగిన పోరాటంతో కేంద్ర ప్రభుత్వానికి ముప్పు వాటిల్లుతోందని అందుకే తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేశారని ఈ అరెస్టుకు వ్యతిరేకంగా వెంటనే ఎస్ డి పి ఐ జాతీయ అధ్యక్షుడు ఎం.కె ఫైజీని వెంటనే విడుదల చేయాలని లేకపోతే పోరాటము తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కార్యదర్శి కే సలాం మరియు ఆఫీస్ కోశాధికారి అల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మాపురంలో ఘనంగా ప్రారంభమైన
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**పగిడ్యాల మార్చి04సూర్య న్యూస్** ఎన్ని తరాలు మారినా, యుగాలు మారినప్పటికీ శ్రీమద్రామాయణం భారతీయ సంస్కృతికి ప్రతిరూపంగానే ఉంటుందని తిరుమల



తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం, లక్ష్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ఎస్. భానోజీరావు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, కొమారి ఆంజనేయులు, ఎల్. మద్దిలేటి గౌడ్, కె.వెంకటేశ్వర్లు, తూర్పాటి సామన్న, శరబన్న, యం.స్వామన్న, కాశయ్యా చారి, నరేంద్ర గౌడ్, తిరుపతయ్య, రాముడు గౌడ్, ఆదినారాయణ, లక్ష్మాగౌడ్, నారాయణ గౌడ్, గోవిందు, లక్ష్మరాముడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### సమాజంలో లా న్యాయవ్యవస్థ.
# ముఖ్య పాత్ర పోషిస్తుంది

**సమాజ హితవు కోసం లా విద్యార్థులు పాటుపడాలి**

**52వ సంవత్సర వి ఆర్ లా కాలేజ్ వార్షికోత్సవం**

**పాల్గొన్న అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ చైర్మన్ షేక్ ఇంతియాజ్**

**నెల్లూరు మార్చి 04 సూర్య న్యూస్** సమాజంలో మానవ హక్కులు ఎంత విలువైనా న్యాయ వ్యవస్థ అని అంతర్జాతీయ మానవ హక్కుల చైర్మన్ షేక్ ఇంతియాజ్ అన్నారు






మంగళవారం నెల్లూరులోని బీవీనగర్ లో ఉన్న ఆర్వీఎస్ కళ్యాణ మండపం నందు వి ఆర్ కళాశాల 52వ సంవత్సర వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తన హక్కుల కోసం పోరాడాలని అలాగే మనిషి హక్కులను తనకు న్యాయం జరిగే విధంగా పోరాడాల్సిన బాధ్యత న్యాయ విద్యార్థులపై ఉందని ఆయన తెలిపారు.. నేటి సమాజంలో విలువలతో కూడిన వృత్తి ఏదైనా ఉంది అంటే ఒక న్యాయ వ్యవస్థ అని ఆయన తెలిపారు. కళాశాలలో మూడో సంవత్సరం మరియు ఐదవ సంవత్సర విద్యార్థులు తమ కెరియర్ను ఉన్నత స్థానంలోకి తీసుకువెళ్లాలని సమాజం మరియు న్యాయవ్యవస్థ రెండు రెండు కళ్ళు లాంటివని ఆయన చెప్పారు.. సమాజ విలువలు ఎంత గొప్పగా ఉంటాయో అలాగే న్యాయ పరిరక్షణలో కూడా అంతే బాధ్యతగా ఉంటాయని గుర్తు చేశారు. వి ఆర్ కళాశాలలకు 50 ఏళ్ల చరిత్ర ఉందని. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు పెద్ద పెద్ద స్థాయికి వెళ్లారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్ కళాశాల యాజమాన్యం, ఐదవ సంవత్సరం మరియు మూడో సంవత్సర విద్యార్థ పాల్గొన్నారు.

### ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల
# నోటిఫికేషన్ విడుదల

**తాళ్ళపూడి మార్చి 04 సూర్య న్యూస్ :** ఏపీ లో ఐదు ఎమ్మెల్సీ కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలకు అవకాశముంటుందని మార్చి 11న నామినేషన్ల పరిశీలన, మరియు మార్చి 13 నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారంటు ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారనితెలిపారు. ఈసందర్భంగాలిఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ లు అయిన జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవి కాలం ఈ నెల 29 తో ముగియనుందని దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సీఈఓ వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది అని నోటిఫికేషన్ విడుదలైన మరుక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఇప్పటికే షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది ఈ సందర్భంగా నిన్నటి నుంచి అనగా సోమవారం నుంచి నామినేషన్లు స్వీకరణకు మొదలు అయిందని కాగా ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటి సెక్రటరీ ఆర్ వనితా రాణిని ఎన్నికల కమిషన్ నియమించిందని మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియామించిందంటు సోమవారం నుంచే ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తారని సీఈఓ వివేక్ యాదవ్ ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు అని తాళ్ళపూడి మండల టిడిపి యువగళం నాయకులు కాకర్ల సత్యంద్ర ప్రసాద్ తెలిపారు .

### ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన
# గాదె శ్రీనివాసులు నాయుడు

**చింతలపూడి మార్చి04 సూర్య న్యూస్** ఉత్తరాంధ్ర టీచర్స్ ఎం ల్ సి ఎన్నికలలో గెలుపొందిన డాక్టర్ గాదే శ్రీనివాసులు నాయుడు కి, పి ఆర్ టి యు ఏలూరు జిల్లా



ప్రధాన కార్యదర్శి కె వి వి . సుబ్బారావు నేతృత్వంలో ప్రోగ్రెసివ్ రిక్యాగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర,జిల్లా మరియు మండల బాధ్యులు ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికలలో సహకారం అందించిన చింతలపూడి పి ఆర్ టి యూ యూనియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, కౌన్సిల్ సభ్యులు అప్పిరెడ్డి రాము, మరియు జిల్లా నాయకులు మిద్దె దయాకర్, కొండమురుగు కృష్ణం రాజు, గోపాల కృష్ణ, పాల్ఆశ పాల్గొన్నారు.

# అనాసాగరం వద్ద అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్..!

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 04 సూర్య న్యూస్ :** నందిగామ పురపాలక సంఘం పరిధిలో అక్రమ లేఔట్ ల మాఫియా ధన దాహం తీరడం లేదు. కొంత మొత్తం ఉంటే చాలు వ్యవసాయ భూమి కొనుగోలు చేసి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పేరిటాహక్కులు పొంది. యజమానులకు కొంత మొత్తం మాత్రమే చెల్లించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెవిన్యూ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ప్రసన్నం చేసుకోవటంతో పాటు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ వెచర్లు ను వేసి అయిన కాడికి అమ్ముకొని అక్రమ లేఔట్ లో ప్లాటు లు కొన్న వారి నెత్తిన శత కోపం పెడుతున్నారు కొంతమంది. ప్రస్తుతం నందిగామ పురపాలక సంఘం పరిధిలో ఐదు సంవత్సరాల నుండి అధికారికంగా పురపాలక సంఘం అధికారులు 17 అక్రమ లేఔట్లను గుర్తించారు. అయితే గత కొద్ది కాలంగా అక్రమంగా విస్తరణ తాత్కాలికంగా ఆగినప్పటికీ ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ పదవి భర్తీ కావటం, ఆ మున్సిపల్ చైర్మన్ తమ సమీప బంధువవడంతో తిరిగి నందిగామ శివారు అనా సాగరం లో భారీ అక్రమ లేఅవుట్ లకు తెరతీశారు. వీటిని అడ్డుకోవలసిన రెవెన్యూ నందిగామ పురపాలక సంఘం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కళ్ళు ఉండి కూడా గుడ్డి వాళ్ళ నటిస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఈ అక్రమ లేఔట్ ల పై సమ్మతిత టౌన్ ప్లాన్ అధికారిని కలిసి ఎందుకు ప్రయత్నించగా పురపాలక సంఘం కార్యాలయంలో



ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగానికి తలుపులు మూసి ఉన్నాయి. ఉదయం 11:00 దాటిన ఆ కార్యాలయం తలుపులు మూతపడే ఉన్నాయి. అక్కడ అధికారుల గురించి విచారించగా టి పి ఎస్ అనే ఉద్యోగి ప్రస్తుతం కొండపల్లి మున్సిపాలిటీకి ఇన్చార్జిగా వ్యవహరిస్తూ అక్కడికి వెళ్లిపోయినట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ అధికారి మాత్రం ఎక్కడికి వెళ్లారు డ్యూటీకి వస్తారో రారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలా ఉంటే నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 20 వార్డులు కాను పది సచివాలయాలు ఉన్నాయి. ఈ సచివాలయాల పరిధిలో ప్రతి రెండు వార్డులకు ఒక టౌన్ ప్లానింగ్ కార్యదర్శి ఉంటారు. కనీసం వీరైన అక్రమ లేఅవుట్లు వేస్తుంటే కనీసం ఆ వైపుకి వెళ్లి చూడటం లేదని, అక్రమ లేఅవుట్లు వద్ద జరుగుతున్న పనులను టౌన్ ప్లానింగ్ అధికారికి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా నిమ్మకు నిరైత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నందిగామ పురపాలక సంఘంలో టవున్ ప్లానింగ్ విభాగంలో సచివాలయం టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు పదిమంది, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఒక, టౌన్ ప్లానింగ్ ముఖ్య అధికారి ఒకరు తోపాటు మరికొంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ నందిగామ పురపాలక సంఘం పరిధిలో యదేచ్ఛగా పెద్ద ఎత్తున అక్రమ లేఔట్లు వేసి మరి అమ్ముకుంటున్న కూడా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని, ఇప్పటివరకు పురపాలక సంఘం అధికారులు ధ్రువీకరించిన 17 అక్రమ లేఔట్ ల పై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ ఎందుకు వేస్తున్నారు అర్థం కావడం లేదని, అక్రమ లే అవుట్ లలో తక్కువ రేట్లకు వస్తున్నాయని కొనుగోలు చేసి ఇల్లు కట్టుకునేటప్పుడు ఇదే పురపాలక సంఘం అధికారులు లక్షలాది రూపాయలు అక్రమ లేఅవుట్లు ఇల్లు కట్టుకోవాలంటే లో భారీ రుసుమును వసూలు చేస్తున్నారని కొంతమంది బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘం టౌన్ ప్లాన్ అధికారులు ఇలాంటి అక్రమ లేఔట్లను నిరోధించాలని, సమ్మతి అధికారులు అక్రమ లే అవుతున్నారు పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### రబీలో వేసిన పంటలను...
# ఈకైవైసి చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి శివ శంకర్**

**హాలహర్వి మార్చి 04 సూర్య న్యూస్** రబీలో పంట నమోదు చేసుకున్న రైతులు ఖాచ్చితంగా ఈకైవైసి చేసుకోవాలని మండలం వ్యవసాయ అధికారి శివ శంకర్



అన్నారు. మంగళవారం మండలం లోని హర్థగేరి,నిట్రావటి రైతు సేవా కేంద్రంలో పొలం పిలు స్తోంది కార్యక్రమంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఖచ్చితంగా విశిష్ట సంఖ్యను (యూనిక్ ఐడి) నమోదు చేసుకోవాలిని సూచించారు.రైతులకు ఆదార్ తరహాలో గుర్తింపు కార్డు ఉంటేనే భవిష్యత్తులో పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,విత్తనాలు,పురుగుమందులు ఎరువులు,రైతుకు సబ్సిడీ పథకాలన్నీ వర్తిస్తాయి.రైతులు పట్టాదారు పాస్ పుస్తకం లేక 1బి, ఆధార్ కార్డ్ మరియు ఆధార్కు లింక్ అయినా మొబైల్ ఫోన్ తీసుకొని వెళ్తే రైతుకు గుర్తింపు కార్డు ఇస్తాం అన్నారు.ఈ కార్యక్రమానికి విఏఏలు,గురు స్వామి,విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లుకు కనిస వేతనం ఇవ్వాలి

**: సిఐటియూ మండల అధ్యక్షుడు కృష్ణ**

**హాలహర్వి మార్చి 04 సూర్య న్యూస్** ఆశా వర్కర్లుకు కనిస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలిని సిఐటీయ మండలం అధ్యక్షుడు కృష్ణ డిమాండ్ చేశారు.మంగళవారం హాలహర్వి



మండలం హర్థగేరి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేడికల్ ఆఫీసర్ గంగాధర్ కు వినితి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు 62 సంవత్సరంలు రిటైర్మెంట్ జిఓని వర్తింపజేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి,వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని సూచించారు. కూటమి ప్రభుత్వంతో ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలు జీవోలు అమలు విడుదల చేయాలన్నారు.ప్రభత్వం శెలవులు,మెడికల్ లీవులు ,మెటర్న్ నీటి లీవ్ అమలు చేయాలన్నారు.పని భారం తగ్గించాలి,మొబైల్ వరకు శిక్షణ ఇవ్వాలి, రికార్డ్స్ లేదా ఆన్లైన్ వర్క్ చేయించాలి. మార్చి 6వ తేదీన విజయవాడలో జరిగే మహా ధర్నాకు ఆశా వర్కర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పద్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి గెలిచినందుకు టీడీపీ సంబరాలు

**జగ్గయ్యపేట మార్చి04 సూర్య న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో 82,320 ఓట్ల భారీ మెజారిటీతో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయం సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్



నివాసంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తమ సంతోషాన్ని రఘురామ్ తో పంచుకుని స్వీట్లు తినిపించారు.పండగ చేసుకున్నారు.టీడీపీ నాయకులకు రఘురామ్ స్వయంగా స్వీట్లు తినిపించి తన సంతోషాన్ని వెలిబుచ్చారు.

# పదిలో ఉత్తీర్ణత సాధించాలి

**ఆలూరు మర్చి 04 సూర్య న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞ వికాసం పదో తరగతి మోడల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన బహుమతులు అందజేత కార్యక్రమం ప్రభుత్వ




బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఉమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలపై అవగాహన కోసం, పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళన చెందకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై శ్రద్ధ వహించి మంచి మార్కులు సాధించాలని చెప్పారు. పరీక్షలు రాసేటప్పుడు ఏమాత్రం భయం వద్దన్నారు. ప్రతి విద్యార్థీ భవిష్యత్తులో ఏదైనా సాధించాలన్నా పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ఉన్నత చదువుల్లో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరియ్య ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్,హనుమంతు,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ అంటూ ప్రజలను మరోసారి మోసగించకండి

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**

**పత్తికొండ మార్చి 04సూర్య న్యూస్** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ మరియు రెవిన్యూ డివిజన్ పరిధిలో పెట్టుబడులు రావాలి కాని ప్రజలు ఆశించారు కాని ప్రజలకు ఉపయోగపడని నాయకులకు, అధికారులకు, ఉపయోగపడే కంపెనీలు కాదు అని వారు అన్నారు. పోయిన సారి కూడా గాలి మరలు, విండ్ పవర్ ప్లాంట్ అంటూ కొందరు వచ్చారు ప్రజలను మోసం చేశారు, ఇప్పుడు సోలార్ పవర్ ప్లాంట్ ఇంటికి ఒక జాబు, డబ్బు ఇస్తాం భూమి ఇవ్వండి అని ప్రజలను ఆకర్షించి మోసం చేయాలని చూస్తున్నారు అని అన్నారు. ఈ ప్రాంతానికి కావాల్సింది నీరు ఆ నీరు అందితే ఇక్కడ పంటలు బాగా పండుతాయి, ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుంది అని, నీరు లేక వలస బాట పడుతున్న ఈ ప్రాంత ప్రజలను మరోసారి మోసం చేయకండి అని అన్నారు. ఈ ప్రాంతానికి బడ్జెట్ కేటాయింపులు సరిగ్గా లేకపోవడం నాయకులు అడగకపోవడం విచారకరం, దురదృష్టకరం అని అన్నారు.



మన ప్రాంతంలో ఉన్న పందికోన రిజర్వాయర్ ద్వారా 85 వేల ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 20 వేల ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నాం అని దానికి గల కారణాలు, ఎప్పుడు వృద్ధిలోకి తెస్తారు అని అధికారులు, నాయకులు చెప్పాలి అని అన్నారు. బంగారు గనులు అని భూమి తీసుకొని మన తుగ్గలి మండలంలో ప్రజలకు భూమి లేక, డబ్బు రాక, ఉద్యోగం లేక వలస బాట పడటం మనం చూస్తూనే ఉన్నాం అని ఆ దుస్థితి ఇక్కడ కూడా వద్దు అనే పిల్ల కాలువలు ద్వారా చెరువులు నింపాలి అని ప్రభుత్వాన్ని ప్రతి సారి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. పత్తికొండ రెవిన్యూ డివిజన్ పరిధిలోని పత్తికొండ, ఆలూరు పరిసర ప్రాంతాలలో మరోసారి సోలార్ పవర్ ప్లాంట్ అని మోసం చేయడానికి కొన్ని కంపెనీల ప్రతినిధులు వస్తున్నారు అని వారిని నమ్మొద్దని విన్నవించారు. అత్యంత పేదరికం, వెనుకబాటుతనం తో కోటిమిటులాడుతున్న మన కర్నూలు జిల్లా అభివృద్ధి మరియు సాధికారత కోసం కృషి చేస్తాం అని అందుకోసం ఏ పోరటంకైన సిద్ధం అని వారు తెలియజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# హోంగార్డులను సొంత రాష్ట్రానికి పంపించాలి : ఏఐవైఎఫ్

**కాకినాడ బ్యూరో మార్చి 04 సూర్య న్యూస్** కాకినాడ జిల్లా ఎస్ పి ఆఫీసులో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు



హోంగార్డులను సొంత రాష్ట్రానికి పంపించాలని కాకినాడ అడిషనల్ ఎస్ పి భాస్కర రావు కి ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ గీత కాకినాడ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. వీరబాబు, బోండా మైకేల్, వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ముందు ఉమ్మడి రాష్ట్రంగా ఉండేటప్పుడు హోంగార్డులు రాష్ట్రం నలుమూలల పనిచేసేవారు రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్ హోంగార్డులు తెలంగాణలోని తెలంగాణలోని హోంగార్డులు ఆంధ్రప్రదేశ్లో ఉండిపోయారని రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలు అయ్యిందని వారు సొంత రాష్ట్రాలకు రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కుటుంబాలు ఈ రాష్ట్రంలో ఉద్యోగం ఆ రాష్ట్రంలో ఉండడంతో ఆర్థికంగా పిల్లలు చదువులు కోసం కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 11 సంవత్సరాల అయినా స్థానికతను కోల్పోతున్నామని ఆందోళన చెందుతున్నారని మీరు చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హోంగార్డులను సొంత రాష్ట్రాలకి పంపించాలని కోరారు.అడిషనల్ ఎస్పీ భాస్కరరావు స్పందిస్తూ వెంటనే ఈ సంవత్సరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు.

## నిబంధనలకు విరుద్ధం గా ఆగ్రో ఫామ్ ఏర్పాటు



**హిందూపురం మార్చి 04 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం, చోళసముద్రం గ్రామంలో సర్వే నెంబర్. 333-9ఆ నందు ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధం గా ఆగ్రో ఫామ్ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం.అనుమతులు లేకుండా నింబస్ ఆగ్రో ఫామ్స్ పేరుతో వ్యవసాయ భూమి ని వ్యవసాయే తర భూమిగా ఉపయోగిస్తున్నందున వారికి నాన్ అగ్రికల్చర్ యాక్ట్ -2006 మేరకు నోటీసులు జారీ చేయడం జరిగింది.ఇలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలెనని లేపాక్షి మండల ప్రజలు కోరుచున్నారు.

## క్రీడాకారుని అభినందించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట మార్చి04 సూర్య న్యూస్** తెలంగాణ స్టేట్ పారా బ్యాట్మెంటన్ స్టేట్ టోర్నమెంట్ లో జగ్గయ్యపేటకు చెందిన ఎన్ జీవన్ హైదరాబాద్ ఆర్ ఆర్ సీ ఇండోర్ స్టేడియంలో ఈనెల1వ తేదీన జరిగిన టోర్నమెంట్లో మొదటి బహుమతి ( గోల్డ్ మెడల్) సాధించాడు. ఈనెల 20వ తేదీన మహారాష్ట్ర లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం తాతయ్యను ఆయన నివాసంలో జీవన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ ని, శాప్ కోచ్ గోపీ లను అభినందించారు.

### జిల్లా వ్యాప్తంగా కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలలో

## తనిఖీలు మరియు సోదాలు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్

**కాకినాడ బ్యూరో మార్చి 04సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలపై తనిఖీలు,



సోదాలు నిర్వహిస్తున్నారు.ఈ సోదాలలో పోలీస్ జగిలాలు, బాంబులను నిర్వీర్యం చేసే విభాగం స్థానిక పోలీస్ లు పాల్గొనుచున్నారు. కొరియర్ సేవలు, రవాణా సేవలు అందించే ఆఫీస్ లలో దీపావళి బాణాసంచ, ప్రేలుడు పదార్థాలు, పేలుడు సంభవించే గుణం గల రసాయనాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి కోసం సోదాలు నిర్వహిస్తూ అనుమానాస్పద వస్తువులపై ఆరా తీస్తున్నారు.వస్తువులను రవాణా చేసే ముందు పార్సెల్ లేదా బాక్స్ ల యందు ఏమి ఉన్నది రవాణాకు ముందుగా తెలుసుకొనిన తరువాత మాత్రమే రవాణా చేయాలని సరుకు లేదా వస్తువులు పంపిన మరియు చేరవలసిన వారి పూర్తి వివరాలు తెలుసుకోవలసిన భాద్యత రవాణా ఏజెన్సీదేనని ఎస్ పి తెలిపారూ. బాణసంచా, పేలే గుణంగల రసాయనాలు, పదార్థాలను మరియు మత్తు, మాదక ద్రవ్యాల వంటి పదార్థాలను రవాణా చేస్తే రవాణా చేసిన వారు మరియు రవాణా ఏజెన్సీలపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా ఎస్ పి జి.బిందు మాధవ్ తెలియచేసారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**సి.బెళగల్ మార్చి 04 సూర్య న్యూస్** మండలం లోని ముడుమాల, కొండాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి



వ్యవసాయ విస్తరణ అధికారి హిమబిందు ముడుమాల గ్రామం నందు పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు రైతు రిజిస్ట్రీ నమోదు చేసుకొని వారు కచ్చితంగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా రైతులకు వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వివెచ్ఎ నాగన్న,ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ లైన్ మెన్ దినోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడప జిల్లా విద్యుత్ ఎస్సీ రమణ

**పులివెందుల మార్చి 04సూర్య న్యూస్:** జాతీయ లైన్ దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా జాతీయ లైన్మెన్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా విద్యుత్ కంపెనీ సంస్థ ఎస్సీ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రమణ మాట్లాడుతూ ఇలాంటి జాతీయ లైన్మెన్ దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణం అని ముఖ్యంగా విద్యుత్తు సంస్థలు పనిచేసే ప్రతి ఒక్క లైను ఇన్స్పెక్టర్, లైన్మెన్ ల సేవలు అమోఘమని విద్యుత్ సంస్థకు వీరు ముఖ్య కారుకులని అలాగే విధి నిర్వహణలో ఉద్యోగస్తులతో ఎటువంటి ఇబ్బంది లేకుండా తోటి ఉద్యోగులతో కలిసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముఖ్యంగా విధి నిర్వహణలో ఎల్సీలు తీసు





కున్నప్పుడు జాగ్రత్తగా ఒకటి, రెండుసార్లు పూర్తి సమాచారం అందుకున్న తర్వాతనే ఎల్సి రిటర్న్ చేయాలని విద్యుత్తులో పనిచేసే ప్రతి ఒక్క కార్మికుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగం చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టి తీసుకొని వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం విద్యుత్ నిర్వహణలో ఉన్న విద్యుత్ ఉద్యోగులకు అత్యంత సేవల గాను పులివెందుల వెస్ట్ మరియు టౌన్ లో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, లైన్మెన్ అంజి లకు2025 ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, ఏడిఈ, గురు మోహన్ రెడ్డి, ఏడిఈ, సుధాకర్ రెడ్డి, ఏడి నాగేంద్ర, ఏఈ జగదీష్ రెడ్డి,సబ్ ఇంజనీర్, లైనింగ్ ఇన్స్పెక్టర్ లైన్మెన్ ,తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ పెండింగ్ సెస్...

## టీడి అమౌంట్ ఏప్రియల్‌లో విడుదల

### జిల్లా రిజిస్ట్రార్ దుర్గా ప్రసాద్

**జగ్గయ్యపేట మార్చి04 సూర్య న్యూస్** పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యన్ టి ఆర్ జిల్లా రిజిస్ట్రార్ పివివి దుర్గా ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు..ఈ



సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో 2023 ఏప్రియల్ నుండి 2024 మార్చి నాటికి 10788 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తో సుమారు 39కోట్ల 17 లక్షల ఆదాయంతో 34 శాతంగా ఉంది.ప్రస్తుతం 59 కోట్ల 18 లక్షల టార్గెట్ రావల్సి ఉండగా 2024 ఏప్రియల్ 2025 మార్చి నేటి వరకు 8601 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తో 29కోట్ల 83 లక్షల ఆదాయం మాత్రమే వచ్చిందన్నారు.దీనితో గత ఏడాది కన్న 1049 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ లు తగ్గటమే కాకుండా 18 శాతం ఆదాయం ఈ కార్యాలయం నుండి తగ్గిందన్నారు.మల్కాపురం,ముచ్చింతాల రిజిస్ట్రేషన్ కొనసాగడం లేదన్న మీడియా వారి సమాచారంతో అత్యవసరంగా డిఆర్ ఉన్నతాధికారి అయిన డిఐజి తో ఫోన్ లో మాట్లాడి వెంటనే సమస్యను తిరిగి రిజిస్ట్రేషన్ కొనసాగించే విధంగా పరిష్కరించారు.ఇదేకాకుండా ఎక్కడ లేని విధంగా జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి నవంబర్ 2023 నుండి నేటి వరకు రావాల్సిన సెస్ టిడి ఎమౌంట్ అందక పంచాయతీలు ఇబ్బందులు పడుతున్నాయన్న విషయాన్ని మీడియా ప్రతినిధులు గుర్తు చేశారు. ఇది జిల్లా కలెక్టర్ దృష్టిలో కూడా ఉందని,పంచాయతీ పెండింగ్ అమ్మౌంట్ ను త్వరలో ఏప్రియల్ మాసంలో వారికి చెల్లిస్తామన్నారు.జిల్లాలో ఇప్పటికే క్లర్క్ ఆఫీస్ సబార్డినేట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.ఎటువంటి అభ్యంతరం లేని ఓటియస్ కు పట్టా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అన్నారు.త్వరలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బిల్డర్లతో రిజిస్ట్రేషన్ పెంచడానికి అవగాహన సమావేశం నిర్వహిస్తామని అన్నారు.

### ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలలో

## అవకతవకలను అరికట్టాలి

### :ఎస్ ఫ్ ఐ నాయకులు

**హిందూపురం మార్చి0 4సూర్య న్యూస్** : స్థానిక నియోజకవర్గం వ్యాప్తంగా ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని



ఎస్ ఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్,నాయకులు హిందూపురం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ హిందూపురం నియోజక వర్గంలో ఉన్నటువంటి ఓపెన్ మరియు టెన్త్ పరీక్ష కేంద్రాల్లో కొందరు కోఆర్డినేటర్లు ,సంబంధిత శాఖ అధికారులు కుమ్మక్కై డబ్బులు తీసుకుని అవుతవుకులకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా చేయడం వల్ల కష్టపడి చదువుకున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది కావున తక్షణమే ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసి, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని హిందూపురం తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది . లేని పక్షంలో సమస్యను జిల్లా కలెక్టరు దృష్టి కి తీసుకెళ్తామని అన్నారు. తాసిల్దారు తక్షణమే స్పందించి రేపటి నుంచి అలాంటి కోఆర్డినేటర్లు సంబంధిత అధికారులపై నిఘా ఉంచుతామని పరీక్షలు సజావుగా జరిగేటట్లు చూస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చి నట్టు ఎస్ ఫ్ ఐ నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమం లో ఎస్ ఫ్ ఐ నాయకులు భగత్, గణేష్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాముల దగ్ధం

**హలహర్వి మార్చి 04 సూర్య న్యూస్** మండలం లోని మంగళ వారం మధ్యాహ్నం మూడు గంటలు సమయంలోనే ఒకటి గడ్డివాములు కాళీ బూడిద అయినట్లు స్థానికులు తెలిపారు.రైతు లింగంపల్లి మల్లికార్జున గ్రామ శివారాల్లో



పశువుల కోసం గడ్డివాముఏర్పాటుచేసుకున్నమన్నారు.ప్రమాదవస్తు అగ్నిప్రమాదం జరిగింది.మంటలను ఆర్పేందుకు ఆలూరు అగ్నిపక అధికారులు చేరుకొని మంటలను ఆర్పారు.దాదాపుగా లక్ష పైగా నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన రైతును ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## హ్యాపీ ఉమెన్ - హెల్దీ ఉమెన్

**జగ్గయ్యపేట మార్చి04 సూర్య న్యూస్** ఐసీడీఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలోనీ అంగన్వాడి 8వ కేంద్రంలో మహిళలకు హ్యాపీ ఉమెన్ హెల్తీ ఉమెన్ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.అంతర్జాతీయ మహిళా



దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా దీన్ని నిర్వహించారు. పిల్లల తల్లులు, కిషోరి బాలికలు, గర్భవతులు,బాలింతలను ఆహ్వానించి వారికి న్యూట్రిషన్ విలువలు ,అవసరమైన యోగా పద్ధతుల గురించి వివరించారు.సూపర్వైజర్ ఉషారాణి, హెల్త్ అండ్ న్యూట్రిషన్ మాధురి, యోగా శిక్షకురాలు లక్ష్మి, సుధారాణి,అంగన్వాడి కార్యకర్తలు, అయాలు పాల్గొన్నారు.

### 4వ రోజు జిల్లాలో కొనసాగుతోన్న

## మహిళా సాధికారిత వారోత్సవాలు

**ఎమ్మిగనూరు మార్చి 04 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో కళాశాలలు, పాఠశాలలో మహిళా విద్యార్ధినిలకు వ కృత్వము (ఉపన్యాసం) పోటీలు. అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన మార్చి 8 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా "మహిళా సాధికారిత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిల్లోని ఆయా పోలీసుల ఆధ్వర్యంలో కళాశాలలు,



పాఠశాలల్లో మహిళ విద్యార్థులకు వక్తృత్వము పోటీలు నిర్వహించారు. విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం' ప్రస్తుత సవాళ్లు, మహిళా భద్రత వంటి కీలక అంశాల పై అవగాహన పెంపొందించే విధంగా వక్తృత్వము పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...మహిళల హక్కుల పరిరక్షణ, భద్రతపై పోలీసులు నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు మహిళలలో నైతిక ధైర్యాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీసు సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీసు అధికారులు తెలియజేశారు.మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

# నన్నయలో ఘనంగా ప్రారంభమైన నారీ ఫెస్ట్

### డిగ్రీలు కంటే మానవ విలువలు ముఖ్యం... వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ

**కాకినాడ బ్యూరో మార్చి 04 సూర్య న్యూస్** మనిషికి ఎన్ని డిగ్రీలు ఉన్న ప్రేమ, అనురాగం, ఆప్యాయత, ఆధరణ, మానవ విలువలు లేకపోతే డిగ్రీలు అన్ని వృధా అని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు.ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో మంగళవారం నారీ ఫెస్ట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ నారీ ఫెస్ట్ కు హాజరైన అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఆడవాళ్ళు ఎన్నో వివక్షతను ఎదుర్కొనే వారని నేటి సమాజంలో కొంత మార్పు వచ్చిందని భవిష్యత్ లో వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేయాలన్నారు. ఆకాశంలో సగం, అవకాశంలో సగంమాత్రమే కాదు ఆధరించడంలో కూడా సగంకావాలన్నారు. ఆధరణే ఆధారం, ఆడవాళ్ళు ఆధరణను కోరుకుంటారని అటువంటి ఆధరణ తల్లిదండ్రుల నుండి, జీవిత భాగస్వామి, పిల్లలు, గురువులు, స్నేహితులు, సన్నిహితుల నుండి లభిస్తుందన్నారు. మానవ విలువలు పెంపొందించుకోవాలన్నారు. విశ్వవిద్యాలయం మామ్మ మనవరాలు ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నాట. సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పెద్దవాళ్ళను ఎప్పటికీ గౌరవించాలని అనాధ ఆశ్రమాలు లేని సమాజం వైపు పయనించాలని సూచించారు. ఈ మూడు రోజుల పోటీలలో అందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.అనంతరం గ్రూప్ సింగింగ్, గ్రూప్ డాన్స్, ఫ్యాషన్ షో, స్కిట్స్, మామ్మ మనవరాలు ఫ్యాషన్ షో, హెల్దీ బేబీ పోటీలు నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలు, స్థానిక మహిళలలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేశారు. అలాగే స్థానిక



పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను బీఈడీ క్లాస్ రూమ్స్ లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమామహేశ్వరి దేవి, ప్రెసిడింగ్ ఆఫీసర్ డా.వి.పెర్సిస్, చీఫ్ పెట్రన్ డా.ఎన్.సజనారాజ్, సెక్రటరీ డా.కె.దీప్తి, జాయింట్ సెక్రటరీ డా.డి.లతా, ట్రెజరర్ డా.బి.విజయకుమారి, స్పెషల్ అడ్వైజరీ కమిటీ మెంబర్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.పి.విజయనిర్మల, డా.కె.సుబ్బా రావు, డా.కె.నూకరత్నం, డా.పద్మావతి, డా.కె.రమణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.5న వర్సిటీ, అనుబంధ కళాశాలల సిబ్బందికి పోటీలు మార్చి 5వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలల మహిళా సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సృజనాత్మక చేతిపనులు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ పూల అలంకరణ వంటి పోటీలు యూనివర్సిటీలో జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు రూ.100 చెల్లించి స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. 6న నారీ ఫెస్ట్ వేడుకలుమార్చి 6వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తామని వీసీ తెలియజేశారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నారీ ఫెస్ట్ కార్యక్రమంలో యూనివర్సిటీ జ్ఞాపకాలను, సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు. ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు మరియు మహిళలచే ప్రదర్శించబడతాయని చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. మహిళలందరూ ఈ కార్యక్రమానికి హాజరై నారీ ఫెస్ట్ ను జయప్రదం చేయాలని సూచించారు.

## నూతనంగా పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న ప్రొబేషనరీ ఎస్ఐలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన - జిల్లా ఎస్పీ గంగాధర్ రావు

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం మార్చి 04 సూర్య న్యూస్ :** ఎస్సై శిక్షణానంతరం జిల్లాకు కేటాయించబడిన 20 మంది ప్రొబేషనరీఎస్సైలు (12 పురుషులు, 08 –మహిళలు) జిల్లా






పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపీఎస్ ని గౌరవపూర్వకంగా కలిసారు. ఎస్పీ నూతనంగా పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న ప్రొబేషనరీ ఎస్ఐలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. బిఎస్పీ వారి అందరి యొక్క విద్యార్హతలు, పోలీస్ శాఖ లోకి రావడానికి గల కారణం, గతంలో ఏదైనా ఉద్యోగ విధులు నిర్వర్తించినది, కుటుంబ నేపథ్యం మొదలైన అంశాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 20 మంది PSI లను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ యూనిఫామ్ అనేది అధికారంలా కాకుండా బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం చేయాలని, పోలీసులు ఉన్నది ప్రజల యొక్క ధన, మాన, ప్రాణ, రక్షణ కొరకు అని గుర్తెరిగి ప్రజలతో మర్యాదగా వ్యవహరించండి. విధి నిర్వహణలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా, క్రమశిక్షణ ,నిజాయితీ, పారదర్శకత కనబరుస్తూ బాధితులకు తక్షణ న్యాయం అందించేలా కృషి చేయాలన్నారు. ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించండని తెలియపరచి నారు. స్పెషల్ బ్రాంచ్ ,డి సి ఆర్ బి , ఏ ఆర్, క్లూస్ టీం,ముఖ్య విభాగాల యందు విధులు, వాటి యొక్క ఫంక్షనింగ్ ఏ విధంగా ఉంటుందో, అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి, వివిధ సిబ్బంది చేసే విధులు అన్నిటి గురించి క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు పోలీసు స్టేషన్లకు వచ్చే బాధిత మహిళలు, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరు కష్టించి పని చేయాలని, వారి యొక్క సమస్యల పై తక్షణమే స్పందించి పరిష్కారం చూపిస్తామనే నమ్మకాన్ని కల్పించాలి, తదితర అంశాలపై జిల్లా ఎస్ పి దిశానిర్దేశం చేశారు. చట్టాల పట్ల అవగాహన పెంచుకుని ప్రజలకు నిష్పక్షపాతంగా న్యాయాన్ని అమలు చేయాలని, భయ పక్షపాత లు లేకుండగా విధులు నిర్వహించాలని తెలియజేసినారు.

### జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధిహామీ కింద

## పనులను కల్పించాలి

**వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 04 సూర్య న్యూస్** జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధిహామీ కింద పనులన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..






మంగళవారం వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పని ప్రదేశంలో పని చేస్తున్న కూలీలతో సంభాషించారు..ప్రతి రోజు పనులకు ఏ సమయానికి వస్తున్నారు, ఎంత సేపు ఉంటారు, కూలీ ఎంత పడుతోంది అని ఆరా తీశారు..వేసవి కాలం అయినందున ఉదయం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు..త్వరలో వేతనం మంజూరు కు సంబంధించి నిధులు విడుదల అవుతాయని కలెక్టర్ కూలీలకు తెలిపారు.. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పనులు ఎక్కడ నుండి ఎక్కడ వరకు పెట్టారు, ఎంత మంది పనులకు హాజరయ్యారు అని కలెక్టర్ మస్టర్ డేటా ద్వారా వెరిఫై చేశారు.. ఎన్ఎంఎస్ఎస్ యాప్ లో అప్డేట్ చేస్తున్నారా, వేతనాలు ఎంత ఇస్తున్నారు, వేతనాలు ఇచ్చినట్లు కూలీలకు రిసీప్ట్ ఇస్తున్నారా అని కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు.ఆర్థిక సంవత్సరం మార్చి తో ముగియనందున కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఈ మూడు నెలల్లో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒకరికి ఎక్కువ సంఖ్యలో ఉపాధి పనులు కల్పించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. ఫామ్ పాండ్ లను కర్నూలు జిల్లా లో ఒకప్పుడు బాగా చేసేవారని, అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ఫామ్ పాండ్ లను తవ్వి నీటిని నిలువ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పలుగు చేత పట్టిన జిల్లా కలెక్టర్:–** ఉపాధి హామీ పనులను పరిశీలించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ కాసేపు పలుగు చేత పట్టి కూలీలతో కలిసి మట్టి తవ్వి వారితో ముచ్చటించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్, డ్వామా పిడి వెంకటరమణయ్య, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపిడిఓ సుహాసిని, డ్వామా ఎపిడి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సిజ్ వ్యక్తి అరెస్ట్

**హిందూపురం మార్చి04 సూర్య న్యూస్** ఉన్నత్తాధికారులు నాగమద్దయ్య ,మునిస్వామి , గోవింద్ నాయక్, బి.నరసింహలు అధికారుల ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ మరియు





ఎక్సైజ్ స్టేషన్,హిందూపూర్ మండలం పరిధిలోని పోచనపల్లి నుండి హిందూపూర్ కి వచ్చు దారిలో పెన్నా నది బ్రిడ్జి దగ్గర మంగళవారం ఉదయం రాబడిన సమాచారం మేరకు దాడులు జరుపగా ఒక ద్విచక్ర వాహనం మీద, రాకేష్ అను అతడు కర్ణాటక మద్యం సుమారు 11 బాక్సుల హై వార్డ్స్ విస్కీ మొత్తం 1059 టెట్రాప్యాకెట్స్ (99లీటర్లు) కర్ణాటక రాష్ట్ర మద్యం రవాణా చేస్తుండగా, మద్యం, ద్విచక్ర వాహనం స్వాధీన పరచుకొని, సదరు వ్యక్తి మీద కేసు నమోదు చేయడమైనది. ఈ దాడుల లో ఎస్ ఐ లు పృథ్వీ రాజ్, ఫరూఖ్ , హెడ్ కానిస్టేబుల్ నరసింహ, సతీష్, వెంకటేష్, పోలీస్ లు ఆంజనేయులు,సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగదామా, ఉష్మాన్, విశాలాక్షి,తదితరులు పాల్గొనడమైనది.

# దళిత కులంలో పుట్టడమే పాపమా...!

**ఒక దళిత రైతుని కుటుంబాన్ని ముప్పు తిప్పలు పెడుతున్న..రెవెన్యూ పోలీస్ అధికారులు..!**

**డోన్ మార్చి 04 సూర్య న్యూస్** ప్యాపిలి మండలం,గార్లదిన్నె గ్రామానికి చెందిన మాదిగ ఉప్పలపాటి రాముడు , తండ్రి నాగన్న, వయసు 65 సంవత్సరాలు నాకు మాధవరం రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 401, 4.51 సెంట్లు భూమి విస్తరణ కలదు. గతంలో రెవెన్యూ అధికారులే డి పట్టా ప్రభుత్వ భూమిని ఇచ్చి ఉన్నారు.నాకు మా తండ్రి ముత్తాతల కాటి నుండి మాకు వారసత్వంగా వచ్చింది.ఈ భూమిపై జీవన ఆధారంగా బతుకుతూ ఉన్నాము.నేను నా కుమారులకు 2.51 ఎకరాల భూమిని భాగాలుగా పంచి ఇవ్వడం జరిగింది. వాటి యొక్క వివరాల్లోకి వెళితే





**ఉప్పలపాటి నాగేశ్వరరావు కు 2.00 ఎకరాలు...** ఉప్పలపాటి రామకృష్ణ కు 0.51 సెంట్లు భూమిని మిగిలిన 2.00 ఎకరాల భూమి నా పేరు మీద ఉన్నది.ఈ భూమిపై గత 12 సంవత్సరాల నుంచి బ్యాంకులో క్రాప్ లోను కూడా పొందుతూ ఉన్నాను.అయితే గత సంవత్సరంలో రి సర్వేలో ఉద్దేశపూర్వకంగా మాధవరం సచివాలయ సర్వేర్ మనోహరి. మండల సర్వేలు నాయక్ మాధవరం విఆర్ఓ రామానాయుడు, తాసిల్దార్, ఆన్లైన్లో నుండి మా పేరు తొలగించారు. అయితే గత సంవత్సరంలో ముందస్తు వర్షాలు రావడంతో 2.00 ఎ కరాల భూమిని దుక్కుకొని కందులు పంట వేశాను అయితే మా పొలంలో పక్కనే ఉన్న కంకర ఫ్యాక్టరీ క్రసింగ్ యూనిట్. బాబా ఫ్యాక్టరీ డోన్ వ్యాపారవేత మా పొలంని కబ్జా చేయాలని ఉద్దేశంతో మా పొలంలో అక్రమంగా రాత్రికి రాత్రే విచ్చలవిడిగా మొత్తం రాళ్ల కుప్పలు కుప్పలుగా విడిచి మా పంటను మొత్తం నాశనం చేశారు. మా పొలాన్ని కబ్జా చేయాలని ఉద్దేశంతో ఇలా రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారు, అయితే ఈ విషయం పై పలుమార్లు జల్దుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నన్ను నా కుటుంబ సభ్యులను స్టేషన్ కి పిలిపించి పొద్దున నుండి రాత్రి వరకు పెట్టుకొని ముప్పు తిప్పలు పెడుతున్నారు. అయితే ఇప్పటివరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయితే సర్వేనెంబర్ 401 మరల సర్వే చేయాలని దరఖాస్తు ద్వారా రెవెన్యూ అధికారులను కోరగా. 21.02.2025 తేదీ నా మండల సర్వే, మరి కొంతమంది సర్వేలు, వీఆర్వో రామనాయుడు మా పొలాన్ని సర్వే చేయకుండా హద్దులు మాత్రమే చూపిస్త. సర్వే చేయడానికి కంప చెట్లు అన్ని అనువుగా లేదు వాటిని జేసీబీ తో క్లీన్ చేపించండి కొలవడానికి సులభంగా ఉంటుందని వీఆర్వో రామానాయుడు, మండల సర్వేయర్, మరి కొంతమంది సర్వేర్లు, అధికారులు తెలిపారు. నేను మరుసటి రోజు 22.02.2025 మధ్యాహ్నం 3 గంటల సమయం లో మా పొలంలో పిచ్చి మొక్కలు కంప చెట్లును జేసీబీ తో తీపిస్తుండగా. పక్కనే ఉన్నటువంటి ఫ్యాక్టరీలో పనిచేసే సెక్యూరిటీ గార్డు ఫొటోస్ తీసి డోన్ లోని వ్యాపారవేత్త కీ పంపించడు. అయితే రెవెన్యూ అధికారులకు పోలీసులు వచ్చి నిలిపేశారు.అయితే ఉద్దేశపూర్వకంగా పోలీసులు రెవెన్యూ అధికారులు.రెండు రోజుల తర్వాత కేసు నమోదు అయింద అనిజేసీబీ ని పోలీసులు తీసుకొని వెళ్ళి జల్దుర్గం పోలీస్ స్టేషన్లో పెట్టారు.నన్ను మా కుటుంబంని మానసికంగా వేధిస్తున్నారు.మాకు ఏం జరిగినా జలదుర్గం ఎస్ఐ, ప్యాపిలి మండలం ఎమ్మార్వో మండల సర్వే, వీఆర్వో రామనా యుడు, మాధవరం సర్వే, డోన్ పారిశ్రామికవేత్త, మా చావులకు బాధ్యత వహించాలి.ఈ విషయంపై నంద్యాల కలెక్టర్ , జిల్లా ఎస్పీ, అధికారులు స్పందించాలి అని రైతు కోరడమైనది.

### పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన

## వైసిపి యువ నాయకులు పాముూరు దీపక్ రెడ్డి

**రైల్వే కోడూరు మార్చి 04 సూర్య న్యూస్:** రైల్వే కోడూర్ నియోజకవర్గం మరియు రాజంపేట పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకి ముస్లిం మైనార్టీ



ప్రజలందరికీ పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలను పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పార్లమెంటు జనరల్ సెక్రెటరీ పామూరు దీపక్ రెడ్డి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు మత సామ్రాష్యానికి ప్రేమకు త్యాగానికి ప్రతికైన ఉపవాస దీక్షలను రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఎంతో పవిత్రంగా ఆచరిస్తూ ఆధ్యాత్మికతలో తమను తాము ఆత్మ విమర్శ దైవ మార్గంలో తమను తాము సరిదిద్దుకొని నూతనంగా ఆధ్యాత్మికతలో సిద్ధపడేందుకు త్యాగానికి ప్రత్యేకగా ముస్లిం సోదరులు ఈ వేడుకలు నిర్వహించుకోవడం రంజాన్ మాస ఉపవాస దీక్షలో ప్రత్యేకత అని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఖండ మెజార్టీ విజయం

**హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**గన్నవరం ఫిబ్రవరి 04 సూర్య న్యూస్** కృష్ణ–గుంటూరు జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ 82 వేల 320 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించడం



పట్ల ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపును ప్రజల గెలుపుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ, "ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు టీడీపీ పై పట్టభద్రులకు ఉన్న అభిమానం, నమ్మకానికి ప్రతీక అని అభివర్ణించారు. ఈ విజయం కూటమికి మరింత బలాన్ని తీసుకొస్తుందని అభిప్రాయపడ్డారు.ప్రజలకు మేలు చేసే నాయకత్వానికి ప్రజలు తగిన గుర్తింపు ఇస్తారని మరోసారి రుజువైంది" అని అన్నారు. వైసీపీ అసత్య ప్రచారాలను పట్టభద్రుల తిప్పికొట్టారని అన్నారు. ప్రగతికి, అభివృద్ధికి ఓటు వేయండని చెప్పామని, ఆ మేరకు విద్యావంతులు ఓట్లు వేశారని వివరించారు. ఈ ఘన విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త, నేతలకు అభినందనలు తెలిపారు.

### ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన-

## వైసిపిప యువజన విభాగం అధ్యక్షులు యలగచర్ల శివప్రసాద్ రెడ్డి



**రైల్వే కోడూరు మార్చి 04 సూర్య న్యూస్:** పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను పురస్కరించు అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు యలాగ చర్ల శివ ప్రసాద్ రెడ్డి వైసీపీ ముస్లిం నాయకులకు,ముస్లిం మైనార్టీ సోదరులందరికీ రంజాన్ నెల ఉపవాస దీక్షల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరులు త్యాగానికి ప్రేమకు ప్రవర్తన అలవర్చుకునేందుకు చేపట్టే ఉపవాస దీక్షలు ఆధ్యాత్మికతలోకి నడిపించే విధంగా సాధన కోసం ఉపవాస దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు అటువంటి పవిత్రమైన మాసం అందరిని సత్ప్రవర్తన కలిగి దైవ మార్గంలోకి నడిపించాలని అల్లా దైవాన్ని వేడుకుంటూ ఆకాంక్షిస్తున్నామన్నారు.

### 12వ తేదీ విజయవాడలో జరిగే మహా ధర్నాను

## విజయవంతం చేయండి

**ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం**

**రైల్వే కోడూరు మార్చి04 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు చిట్వేలి జాతీయ ఉపాధి హామీ పథకం సమస్యలపై ఈనెల మార్చి 12వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగే మహా దన్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి కోరారు.స్థానిక సోమవారం మండల ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో కార్యకర్తలతో కలిసి మహా ధర్నాకు సంబంధించి కరపత్రాలనువిడదలచేసి ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ




వంద రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు కల్పించి సమ్మర్ అలివెన్స్ లు, ప్లే స్లిప్పులు, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని అలాగే వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం, గ్యాస్ బండ, అందించాలన్నారు.ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల నగదు, ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి, 3 సెంట్లు ఇంటి స్థలం,తో పాటు ప్రతి దళిత కాలనీలో రెండు ఎకరాల స్మశాన స్థలం, ఉపాధిహామీ మేట్లకు 5 రూపాయల పారితోషికం ఇవ్వాలని కోరుతూ 12వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ధర్నా కు వ్యవసాయ కార్మికులు, దళితులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొజ్జ శివయ్య, కె శివ నందు. ఎం ఆనందయ్య, షేక్ బురాన్, శంకరమ్మ, నారాయణమ్మ, పద్మావతి, దేవి, తదితరులు పాల్గొన్నారు.


# ఊబకాయానికి బీజం చాలా సార్లు బాల్యంలో నే పడుతుంది

### పంచదార,మైదా ఉప్పు ఈ మూడు తెల్లని శత్రువులను దూరంగా ఉంచాలి

### చిన్నారులకు ఆహారం బలవంతంగా నోట్లో కుక్కవద్దు...మమత చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి శ్రీదేవి హితవు

**విజయవాడ మార్చి 04 సూర్య న్యూస్** తల్లిగర్భంనుండి బాహ్యప్రపంచంలోకి చిన్నారులు వచ్చినమొదటి 1000 రోజులు ప్రతి మనిషి జీవితంలో చాలా ముఖ్యమైనవి. ఆ 1000 రోజులు జీవితాన్ని నిర్దేశిస్తాయని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గణపతిరావు రోడ్డు లోని మమత చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి శ్రీదేవి అన్నారు.



చిట్టినగర్ లోని కలరా ఆసుపత్రి ప్రాంగణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ఉదయం ప్రపంచ ఊబకాయ దినం సందర్భంగా ఆశావర్కర్ల సమావేశంలో ఊబకాయ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఎంతో విలువైన సమాచారం అందించారు. పసి పిల్లలు పుట్టినప్పుడు ఉన్న బరువు పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యమన్నారు. పుట్టగానే గంట లోపు తల్లి పాలు ఇవ్వాలి. సిజేరియన్ అయినా కూడా గంటలోనే తల్లి పాలలివ్వాలి. మొదటి 6 నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. 6 నెలలు నిండిన తర్వాత ఘనాహారము మొదలు పెట్టాలి. అక్కడే మనం పిల్లలకు శత్రువులైన మూడు తెల్లని పదార్థాలు ఉప్పు, మైదా,పంచదార లు దూరంగా ఉండాలని,ఏ కంపెనీల బిస్కెట్లు ఐనా పిల్లల కు పెట్టొద్దని ఆమె పిలుపునిచ్చారు. ఉప్పు 1 సంవత్సరం నిండేంతవరకు పెట్టకూడదు. పంచదార, బెల్లం, పటిక బెల్లం, తేనె 2 సంవత్సరాల వరకు పెట్టకూడదు. టీవి , మొబైల్ 2 సంవత్సరాల వరకు చూపించకూడదు. మొదటి 2 సంవత్సరాల వయసులో మెదడులో సెకనుకు 700 కనెక్షన్లు ఏర్పడతాయి. ఉదాహరణకు 5 నిమిషాలు టీవీ చూస్తే 2.1 లక్షల కనెక్షన్ల లోపం ఉంటుంది. టీవీ ముందు కూర్చొని భోజనం చేయడం మంచిది కాదు. ఎంత తింటున్నామో కూడా తెలియదు. అందుకే కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం మంచి పద్ధతి అన్నారు. క్యారెట్,కూరగాయలు చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఇడ్లి కుక్కరులో ఉడికించి ఓ ప్లేటు లో వేసి చిన్నారుల ముందు ఉంచితే వారే చేతులతో స్వయంగా తీసుకుని తినే అలవాటు పడుతుందని డాక్టరు శ్రీదేవి సూచించారు. పిల్లలందరూ ప్రతిరోజూ శారీరక శ్రమ కలిగిన ఆటలు ఆడాలి. ?తగినంత పోషకాహారం , శారీరక శ్రమ తోపాటు తగినంత నిద్ర కూడా చాలా అవసరం. ?ప్రతీరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయంలో నిద్ర లేవడం చాలా ముఖ్యం?నిద్ర పోవడానికి 2 గంటల ముందు భోజనం చేయాలి. టీవీ మొబైల్ వంటి స్క్రీన్స్ ను ఆపివేయాలి. నిద్ర పోవడానికి అనుకూలమైన వాతావరణం కల్పించాలి. లైట్లు ఆపివేస్తేనే నిద్ర వస్తుంది. నిద్ర పోయే ముందు దంతావధానం తప్పనిసరి అని ఆమె సలహా ఇచ్చారు. ఆటలు శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ఓటమిని కూడా సులభంగా భరించే శక్తిని ఇస్తాయి. ఇతరులతో కలిసి పనిచేయడం నేర్పిస్తాయి.కనుక ఆటలను మరువవద్దన్నారు. చిరుతిళ్ళు కొనే ముందు వాటి లేబుల్ పై అవగాహన పెంచుకోవాలి. ఆ తరువాత మాత్రమే వాటిని కొనుగోలు చేయాలి. రోజు మొత్తంలో 25 గ్రాముల కార్బోహైడ్రేట్లు మాత్రమే తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలోని బియ్యం, గోధుమలు, రాగులు, జొన్నలు, సజ్జలు మొదలైన తృణధాన్యాల్లో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక పంచదార, బెల్లం, తేనె, పటిక బెల్లం వంటివి పూర్తిగా ఆపివేయాలి. వాటిని కేవలం పండగల సమయంలో మాత్రమే తీసుకోవాలి.ఈ జాగ్రత్తలతో మనం ఊబకాయాన్ని నివారించ వచ్చని డాక్టర్ శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హెల్త్ సూపరవైజర్ వరలక్ష్మీ, కో ఆర్డినేటర్ సుధీర్ కుమార్, టి బి నియంత్రణ విభాగం నిండి లలిత, సిబ్బంది, భవ్య ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాలుగు
# మండలాల కమిటీలు ఎన్నిక

**మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్**

**నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు**

**కడప మార్చి 04 సూర్య న్యూస్:** మాల మహానాడు జి. చెన్నయ వర్గం జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య,జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచ నాగ మల్లేశ్వరి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, ముత్యాల ప్రసాద్ రావు నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో కడప జిల్లా లో మాల మహానాడు ను బలోపేతం చేయడానికి పోరుమామిళ్ల మండలంలోని అంబేద్కర్ భవన్ లో నాలుగు మండలాల నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. కుల మత వర్గ వర్ణ కంటే వ్యక్తి శక్తి సామర్థ్యాలే గొప్పవి. రాజ్యాధికారమే లక్ష్యంగా అంబేద్కర్ లక్ష్యసాధన కోసం మేము కృషి చేస్తామని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు జే కిరణ్. బి కోడూరు మండల అధ్యక్షులు విజయరావు కాశినాయన మండలం అధ్యక్షులు విజయ్, కలసపాడు మండలం పి రాజా. బద్వేల్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ రాఘవేంద్ర, జిల్లా మాల మహానాడు యువజన అధ్యక్షులు పి రాజేష్, కలసపాడు మండల ఉపాధ్యక్షులు జాన్ బాబు.బి.కోడూరు ఉపాధ్యక్షులు ఎలీషా. పోరుమామిళ్ల ఉపాధ్యక్షులు మహేష్. పోరుమామిళ్ల కార్యదర్శి బాబు.పోరుమామిళ్ల వికలాంగుల అధ్యక్షులు చిన్న బద్వేల్ గౌరవ అధ్యక్షులు చెంద్రాయుడు.టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బండి ఓబులేసు. వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కె బాబు. మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహాసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్, కే.రాబర్ట్ రాజు, బి.సురేష్. శంకరయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని
# విజయవంతం చేయండి

**జనసేన నాయకులు మారాచు గురుబాబు**

**నంద్యాల మార్చి 04 సూర్య న్యూస్** ఈనెల 14వ తేదీన పిఠాపురం చిత్రాలలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని జనసేన పార్టీ నంద్యాల జనసేన నాయకులు గురు బాబు పత్రిక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యు, వీర మహిళలు ,పాల్గొనాలని కనీ విని ఎరుగని రీతిలో పవన్ కళ్యాణ్ పేరు జనసేన పార్టీ గురించి దేశవ్యాప్తంగా చేర్చుకునే విధంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరమని తెలిపారు. అంతేకాకుండా పిఠాపురానికి లక్షల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కర్నూలు ఉమ్మడి జిల్లా పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.





# అత్యంత పారదర్శకంగా రీసర్వే పనులు

**కార్యకలాపాల్లో పురోగతిపై నిరంతర పర్యవేక్షణ :జిల్లా కలెక్టర్**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 04 సూర్య న్యూస్** : భూ యజమానుల సమక్షంలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రీసర్వే పనులు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం, గోకరాజుపల్లిలో రీసర్వే పనులను పరిశీలించారు. గ్రామంలో రీసర్వే ప్రగతి రికార్డులను పరిశీలించి. లక్ష్యాల మేరకు కార్యకలాపాలు పూర్తిచేయాలని ఆదేశించారు. గ్రామ పరిధిలోని భూ వివరాలను పరిశీలించి మ్యాప్‌లను, గ్రౌండ్ ట్రూతింగ్‌ను పరిశీలించారు. గ్రామంలో 686 ఎకరాలు, 99 సర్వే నంబర్లకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ దాదాపు పూర్తయినట్లు సర్వేయర్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎలాంటి తప్పులు లేకుండా రీసర్వే ప్రక్రియను పక్కాగా, పకడ్బందీగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గనిర్దేశనం చేస్తూ పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తూ సర్వే ప్రయోజనాలను వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని.భూ రికార్డుల స్వచ్ఛీకరణతో గ్రామాలు భూ వివాద రహిత గ్రామాలుగా కొత్త వెలుగులు నింపుకుంటాయన్నారు.క్షేత్రస్థాయి తనిఖీల్లో కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే, భూ రికార్డులు) టి.త్రివిక్రమరావు, సర్వేయర్లు తదితరులు ఉన్నారు.



## కూటమి ప్రభుత్వం అభివృద్ధికి
# పట్టభద్రులు పట్టం కట్టారు

**సెంట్రల్ డెల్టా నేటి ప్రాజెక్ట్ కమిటీ జిల్లా వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు**

**ఆత్రేయపురం మార్చి 04సూర్య న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మండలం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్, నీటి ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కరుటూరు నరసింహారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయంతో పట్టభద్రులు మరోసారి ప్రజాస్వామిక విలువలను కాపాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై తమ విశ్వాసాన్ని వాటర్లు ప్రదర్శించారన్నారు. ఓటు హక్కును వినియోగించి, ప్రజా ప్రభుత్వం అని నిరూపించిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయం, రాష్ట్ర అభివృద్ధికి, పట్టభద్రుల అభ్యున్నతికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనం అని. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, మరింత సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి కృషి చేస్తోంది అని పేర్కొన్నారు.రాబోవు విద్యా వ్యస్తను మరింత అభివృద్ధిపరచి, ఉభయగోదావరి జిల్లాల ప్రజలు కూటమి ప్రభుత్వం పై ఉంచిన విశ్వాసంనకు 77,461 ఓట్ల తో గెలిచిన పేరాబత్తుల రాజశేఖరం వమ్ముచేయకుండా ప్రజలకు మరింత చేరువై అభివృద్ధి కి పాటుపడతారు అని మనసారా కోరుకుంటున్నామన్నారు.



# రైల్వే ట్రాక్ నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ జరిపిన చర్చలు విఫలం

**ఆర్ అండ్ ఆర్, ఉద్యోగం ఇస్తేనే భూములు ఇస్తాం**

**మణుగూరు మార్చి 04 సూర్య న్యూస్:** భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులతో మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ప్రస్తుత భూమి విలువ ప్రకారం రేటు ఇవ్వాలని, అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదా నిర్వాసితులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇప్పలసింగారం పంచాయితీలోని బి.టి.పి.ఎస్. రైల్వే ట్రాక్ భూ నిర్వాసితులు, జిల్లా కలెక్టర్ చర్చలు జరిపారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదా ఉద్యోగం లేదా కంపెని లాభాలలో నిర్వాసితులకు వాట ఇవ్వాలని ప్రధాన డిమాండ్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఇచ్చినట్టు ఇప్పుడు ఇవ్వడం కుదరదని, అలాగే భూమి ఎక్కువ పోవడం లేదని, ఆర్అండ్ఆర్ ఇవ్వడం జరగదని, అసలు ఇది భూ సేకరణ చట్టంలోనే లేదని కలెక్టర్ తెలియజేశారు. దీనితో 2013 భూ సేకరణ చట్టంలోనే ఇవన్నీ ఉన్నాయని ఏజెన్సీ ఏరియాలో భూసేకరణ చట్టం తప్పనిసరిగా పాటించాలని, నిర్వాసిత కుటుంబాలకు సంబంధించి గతంలో హైకోర్టు వారు వివిధ సందర్భాలలో ఇచ్చిన తీర్పులను, భూసేకరణ చట్టం లోని వివరాలను జిల్లా కలెక్టర్ కి నిర్వాసితులు, వారి తరుపున హాజరు అయిన వారు తెలిపారు. అందుకు కలెక్టర్ భూమి ఎక్కువ మొత్తం భూమి పోతేనే ఆర్ అండ్ ఆర్ వర్తిస్తుందని తేల్చిచెప్పారు. ప్రభుత్వం నుండి మీకు అన్ని విధముల సహాయం చేస్తామని, స్వయం ఉపాధి పథకాలు, మిగిలిన భూములలో డ్రిప్ సౌకర్యం, పామాయిల్ సాగుకు కావాల్సిన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. దీనికి నిర్వాసితులు తమకు కావాల్సింది భూసేకరణ చట్టం ప్రకారం మాకు ప్రభావిత కుటుంబాలకు రావాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లేదా ఉద్యోగం ఇస్తేనే భూసేకరణకు ఒప్పుకుంటామని లేని యెడల భూములు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సోడే వెంకటేశ్వర్లు, భూ నిర్వాసితులు పాల్వంచ శ్రీను, సోడే రామచంద్రు, సోడే బుచ్చిరాములు, సోడే రవి కుమార్, బండారు కృష్ణ, నరసింహారావు. బండారు గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ను ప్రారంభించిన
# జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**మణుగూరు మార్చి 04 సూర్య న్యూస్:** వివిధ అవసరాల కోసం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే సందర్శకులకు వేసవి తాపం నుంచి సేద తీరెందుకుగాను మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. మంగళవారం మణుగూరు పర్యటనలో భాగంగా మణుగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడగాలలో తీవ్రత అధికంగా ఉంటుందని, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని
# విజయవంతం చేయండి

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**

**ధర్మవరం మార్చి 04 సూర్య న్యూస్** ధర్మవరం ఈనెల 14వ తేదీన పిఠాపురం చిత్రాలలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ నూతన కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల జనసేన పార్టీ ఇన్చార్జిలతో, పాయింట్ ఆఫ్ కాంట్రాక్టర్లు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యు, వీర మహిళలు, ముఖ్య నాయకులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీ విని ఎరుగని రీతిలో పవన్ కళ్యాణ్ పేరు జనసేన పార్టీ గురించి దేశవ్యాప్తంగా చేర్చుకునే విధంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరమని తెలిపారు. అంతేకాకుండా పిఠాపురానికి లక్షల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. త్వరలో హిందూపూర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో ఇన్చార్జిల ఆధ్వర్యంలో పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లతో సమావేశాలు నిర్వహించేలా చర్యలు కూడా చేపడతామని తెలిపారు.






## రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**యాడికి మార్చి 04 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ హాజరు కావడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండా ఎపిఎఫ్అర్ రైతుల ప్రత్యేక గుర్తింపు కార్డులు పొందాలన్నారు. ఈ గుర్తింపు సంఖ్య లేకపోతే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందవన్నారు.రబీలో దిగుబడులు సరిగ్గా రానందున యాడికి మండలంను కరువు మండలంగా ఖరారు చేయుటకు ప్రతిపాదనలు పంపమన్నారు.,రైతులకు వ్యవసాయ పనిముట్లు రాయితీపై త్వరలో ఇస్తాము అన్నారు.పంటల యాజమాన్యంపై ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రం ద్వారా సలహాలు తీసుకోని మంచి దిగుబడులు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా,వ్యవసాయ విస్తరణ అధికారి జహిరూన్,గ్రామ వ్యవసాయ అధికారి సతీష్ బాబు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 04 సూర్య న్యూస్** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వ హించబడుతున్నాయి. కుమారస్వామి వారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులుసక్రమంగాజరుగుతాయి.సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



## 1075 కంటి ఆపరేషన్ల బ్రోచర్ ను ఆవిష్కరించిన
# జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**మణుగూరు మార్చి 04 సూర్య న్యూస్:** వంద పడకల హాస్పిటల్ నేత్ర వైద్యాధికారి జి సంజీవరావు ఇటీవల నిర్వహించిన1075 కంటి ఆపరేషన్ల బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఏరియా హాస్పిటల్ సందర్శనలో భాగంగా బ్రోచర్ ఆవిష్కరించారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మణుగూరు వంద పడకల హాస్పిటల్ నేత్ర వైద్యాధికారి జి సంజీవరావు ఇటీవల మెగా కంటి వైద్య శిబిరం భద్రాచలంలో నిర్వహించడం జరిగినది. ఈ నేత్ర వైద్య శిబిరం సుమారు 102 రోజులపాటు నిర్విరామంగా 26 విడతలుగా పేషంట్లని సికింద్రాబాద్ తరలించి1075 కంటి ఆపరేషన్లు చేసి రాష్ట్రస్థాయిలో రికార్డు సాధించారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణలో ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంఓ డాక్టర్ గౌరీ ప్రసాద్, ఏరియా హాస్పిటల్ వైద్యులు,నర్సింగ్ ఆఫీసర్స్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**మణుగూరు మార్చి 04 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో కలియ తిరుగుతూ జనరల్ వార్డు, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, స్కానింగ్, డయాలసిస్ యూనిట్ లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. రోగులతో మాట్లాడుతూ వైద్య సరిగ్గా అందుతున్నాయా, మందులు ఇస్తున్నారా, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, ఎన్ని రోజుల నుండి ఆసుపత్రిలో ఉంటున్నారు లాంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపో కుండా అవగాహన కల్పించాలని అన్నారు.





ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ అజంతా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషక ఆహార గురించి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో రానున్న వర్షాకాలంలో స్లాబ్ లీకేజ్ లేకుండా చేయవలసిన మరమత్తుల వివరాలను నివేదికలు సమర్పించాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజ్ ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో డయాల సిస్ కోసం వచ్చే రోగులు అందరికీ సేవలు అందించాలని, డయాలసిస్ సేవల కోసం వచ్చే వారిని నిరీక్షించకుండా త్వరితగతిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనం తరం ఆసుపత్రి సిబ్బందితో ఆస్పత్రికి కావలసిన వసతులు, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్ష కేంద్రం, స్కానింగ్ కేంద్రంలో కావలసిన యంత్ర పరికరాల కోసం నివేదికలు సమర్పించాలని, వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితిలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్, ఆర్ఎంవో గౌరీ ప్రసాద్, డ్యూటీ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బుధవారం 05 మార్చి, 2025

## సజ్జల రామకృష్ణారెడ్డి ని కలిసిన వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 04 సూర్య న్యూస్** : తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి నాగేశ్వరరావు వైసిపి నాయకులు



ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలపై, మిర్చి రైతుల పడుతున్న ఇబ్బందులను, సోషల్ మీడియా సైనికుల పై అక్రమంగా పెడుతున్న కేసులను వివరించారు.ప్రతి కార్యకర్తను కలుపుకొని వెళ్లడమే మన లక్ష్యం, పార్టీ బలోపేతను కృషి చేసిన ఎవరిని పార్టీ మర్చిపోదు, పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం వచ్చేసింది అని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు కన్నమాల శామ్యూల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగేశ్వరరావు.

**రుద్రవరం మార్చి 04 సూర్య న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల లో 6వ తరగతి లో ప్రవేశల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగేశ్వరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 6 తరగతి లో ప్రవేశం కొరకు ఎంట్రన్స్ పరీక్ష కలదు. 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా, ఆంగ్ల మాధ్యమంలో చదువుటకు ఒక మంచి అవకాశం.ఈ సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన ఎంట్రెన్స్ పరీక్ష కలదు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొన గలరు.ఓసి, బీసీలకు 150 రూపాయల రుసుము ఎస్సీ ఎస్టీలకు 75 రూపాయల రుసుమ చెల్లించి ఆన్లైన్లో ఏదైనా నెట్ సెంటర్లో లేదా స్మార్ట్ ఫోన్ లో దరఖాస్తు చేసుకోగలరు దరఖాస్తు చేసుకున్న తర్వాత దరఖాస్తు ఫామ్ ఆన్లైన్ లోనిది తెచ్చి స్థానిక ఆదర్శ పాఠశాల లో అందజేయాలని ఆయన తెలిపారు. వివరముల కొరకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు నీ మొబైల్ నెంబర్ 9849215838 సంప్రదించగలరు. ఈ కింది వెబ్సైట్ లో అప్లై చేయాలి. https://apms.apcfss.in/.

## కేసి కాలువకు... నిలిచిపోయిన సాగునీరు

### ఆందోళనలో రైతన్నలు సుమారు 25 వేల ఎకరాల్లో వరి, మిరపపంటలు ప్రశ్నార్థకం

### కనీసం 20 రోజులు నీరందిస్తే.. పంట చేతికి వచ్చే అవకాశం


### రైతన్నల సమస్యలను మంత్రులు ఫరూక్, బిసి, నిమ్మల దృష్టికి తీసుకోవెళ్ళిన ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి

**నంద్యాల టౌన్ మార్చి 04 సూర్య న్యూస్** జిల్లాలో రబీ పంటలు సాగుచేస్తున్న రైతన్నలు జలవనరుల శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ముందస్తు సమాచారం లేకుండా కేసి కాలువకు



సాగునీటిని అధికారులునిలిపివేశారు. దీంతో కేసి కాలువ కింద వరి, మిరప, తదితర పంటలు సాగుచేసే రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. దీంతో, నంద్యాల జిల్లా రైతన్నలు కేసి కాలువకు సాగునీరు నిలిపివేసిన విషయాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి దృష్టికి తీసుకోవచ్చారు. నంద్యాల జిల్లాలోని కేసి కాలువ పరిధిలో ప్రస్తుతం రబీ సీజన్లో రైతన్నలు సుమారు 25 వేల ఎకరాల్లో వరి, మిరప., పంటలతో పాటు, ఆరుతడి పంటలను సాగుచేసున్నారు. నంద్యాల జిల్లాలో రైతన్నలు వరి పంటలు భారి ఎత్తున సాగుచేస్తున్న విషయం జలవనరుల శాఖ అధికారులకు తెలుసు, అయినా... వరిపంట పొట్టకు వచ్చేదశలో సాగునీరు నిలిపివేయడంతో రైతులు భారి ఎత్తున నష్టపోయే అవకశం ఉంది. రైతన్నల సమస్యలను తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి మంగళవారం జలవనరుల శాఖ అధికారులతో ఫోన్ చేసి సాగునీరు విడుదల గురించి చర్చించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదలను ఆపివేసినట్టు చెప్పారు. తెలంగాణా అభ్యంతరాలతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వార నీటి సరఫరా పూర్తిగా ఆపివేసినట్టు అధికారులు తులసి రెడ్డికి వివరించారు. జలవనరుల శాఖ అధికారులు కేసి కాలువకు సాగునీరు ఇవ్వడంలో చేతులుఎత్తేయ్యడంతో... అధికారుల తీరుపై తాతిరెడ్డి తులసి రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో కేసి కాలువకు సాగునీరు, రైతన్నల సమస్యలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రులు ఫరూక్, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిల ప్రియ, ఎంపి బైరెడ్డి శబరీ దృష్టికి తీసుకొనివెల్లారు.నంద్యాల జిల్లాలోని బండిఆత్మకూరు, నంద్యాల గోస్పాడు, సిరివెళ్ల, గోస్పాడు, ఆళ్లగడ్డ, దొర్నిపాడు తదితర మండలాల్లో ప్రస్తుత రబీ సీజన్లో సుమారు 25 ఎకరాల్లో వరి, మిరప పంటలు సాగుచేస్తున్నారని తులసిరెడ్డి మంత్రులు, ఎంఎల్యేల దృష్టికి తీసుకొనివేల్లారు. ఆకస్మికంగా కేసికాలువకు సాగునీటి నిలిపివేయ్యడంతో వేలాది ఎకరాల్లో పంట చేతికొచ్చే అవకాశం లేదని, ఫలితంగా రైతన్నలు ఆర్థికంగా భారిగా నష్టపోయే అవకాశం ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, మంత్రులు, నేతలకు వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేసి కాలువకు కనీసం 20 రోజులపాటు సాగునీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని, జలవనరుల శాఖ అధికారులకు ఆదేశాలు జారి చెయ్యలని తులసి రెడ్డి మంత్రులను కోరారు. కేవలం నంద్యాల ప్రాంత రైతన్నలు కేసి కాలువ పైనే ఆధారపడి పంటలు సాగుచేస్తున్న విషయం, కేసి కాలువకు సాగునీరు విడుదల విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, ఫరూక్, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిల ప్రియకు తాతిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కర్ణాటక మద్యం సిజ్ వ్యక్తి అరెస్ట్



**ఆలూరు మార్చి 04 సూర్య న్యూస్** : జిల్లా డిప్యూటీ కమిషనర్ ప్రోహిబుషన్ మరియు ఎక్స్చెంజ్ అధికారుల ఆదేశాల మేరకు ఆలూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లలితాదేవి.ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వరంలో మంగళవారం ఉదయం సంగాల గ్రామ సమీపంలో మొలగవల్లి గ్రామానికి చెందిన ఎరుకల కృష్ణ ఒక ద్విచక్ర వాహనంలో 7 బాక్సుల కర్ణాటక మద్యం ఒరిజినల్ ఛాయిస్ ను తరలిస్తుండగా ప్రొహిబిషన్ అధికారులు పట్టుకున్నారు అతనిపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సోమేశ్, సూర్య ప్రకాష్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# తెదేపా తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వంతో మహర్దశ

### కడ్లేమాగి రోడ్డుకు భూమి పూజ చేసిన తాలూకా తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్, ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్

**హొళగుంద మార్చి 04 సూర్య న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అంతేకాకుండా గ్రామీణ



ప్రాంత రోడ్లకు మహర్దశ కూడా తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆలూరు తాలూకా తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక కడ్లెమాగి గ్రామ ప్రధాన రహదారికి రూ.3.60 కోట్లతో నూతనంగా రహదారిని నిర్మిస్తున్నట్లు రహదారి భూమి పూజా కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. ముందుగా ఆయనకు నాయకులు ఘనంగా పూలమాలతో బాణాసంచాలు పేల్చి స్వాగతం పలికారు. అనంతరం శాస్రోతంగా భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని రహదారికి పూజను నిర్వహించారు. అనంతరం స్థానిక రాజా పంపన్న గౌడ్ పెట్రోల్ బంకు వద్ద మీడియాతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో రెండు చోట్ల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించిందని ఇది కేవలం నారా లోకేష్ తోనే సాధ్యమని అన్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలో రూ.4.60 లక్షల రూపాయలతో హెబ్బూరు రహదారిని నిర్మించామని అలాగే వందవాగిలి, గజ్జహల్లి, చిన్న హట తదితర గ్రామాలకు కూడా త్వరలోనే రహదారి మరమ్మతులు చేపట్టి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకంలో భాగంగా దీపం పథకం ద్వారా వినియోగదారులకు సబ్సిడీపై గ్యాస్ ను అందిస్తున్నామని, రాబోయే విద్యా సంవత్సరానికి తల్లికి వందనం మరియు



రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా 20వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని, అలాగే డీఎస్సీ ని కూడా త్వరలోనే ప్రకటించి హామీని నెరవేరుస్తామని అన్నారు. అంతేకాకుండా గతంలో వైకాపా ప్రభుత్వం 117 జీవో ద్వారా పాఠశాలలను విలీనం చేస్తూ ఇచ్చిన జీవోను రద్దుచేసి విద్యా వ్యవస్థకు నూతన మెలకువలను జోడించి విద్యావ్యవస్థ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. అలాగే నియోజకవర్గంలో మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు కూడా చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు ఆకాంక్షలతో పనిచేస్తుందని ఎవరు పని చేస్తారో ఎవరు పని చేయరో ప్రజలు ఇప్పటికే తెలుసుకోవాలని రాబోయే కాలంలో జరిగే ఎన్నికలలో సైతం తెలుగుదేశం పార్టీకి తమ వంతు సహకారాన్ని అందించాలని అన్నారు. అంతే కాకుండా నీటిపారుదలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గంలో వేదవతి నగర డోనా ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరలోనే చేపడుతామని అన్నారు గతంలో కూడా దేవనకొండ మండలంలో 46వేల ఎకరాలకు నిరంధించిన ఘనత ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబుదని కొనియాడారు. అలాగే మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్ తదితర నాయకులు ప్రధాన రహదారైన ధణాపురం – హొళగుంద కు రహదారినివేసి ప్రజల ఆకాంక్షలకు తోడుగా నిలవాలని కోరగా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ స్పందించి మరో




మూడు నుండి ఆరు నెలల కాలవ్యవధిలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి కి విన్నవించి ధణాపురం – హొళగుంద కు రహదారిని వేసేలా చర్యలు చేపడుతామని అన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబరు చిదానంద ఎంఆర్పిఎస్ యువ నాయకుడు వెంకటేష్ కోరిక మేరకు మూతపడ్డ ఎస్సీ హాస్టల్ ను తెరిచే విధంగా, మరియు 10 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగుపరచి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిగా చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అయితే ప్రజలు ఈ విషయాలను గమనించి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జోడెద్దులతో ప్రయాణం చేస్తున్న బండి అని ఇందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లలిత, ఈఓపిఆర్డి చక్రవర్తి,పిఆర్ఏఈ యమునప్ప, కాంట్రాక్టర్ రాఘవేంద్ర రెడ్డి, తెదేపా నాయకులు అబ్దుల్ సుభాన్, మోయిన్, డి ఎస్ భాషా, జాకీర్, బాబి, మిక్కిలినేని శీను, ఆలూరు కన్వీనర్ అశోక్ యాదవ్, ఐ టి డి పి యువ నాయకుడు సురేంద్ర నాయుడు, విజయ్, సుళువాయి రాఘవేంద్ర, గజ్జహల్లి బాబు సాబ్, శాలి మహబూబ్ బాషా,బిజెపి ప్రసాద్, జనసేన అశోక్, వీరేష్, జక్కనాచారి, తెదేపా కూటమి నాయకులు పి ఎల్ రెడ్డి, శేషప్ప, ఏం డి హాల్లి సర్పంచ్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు

**దేవనకొండ మార్చి 04సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు



ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా దేవనకొండ జడ్పిటిసి/వైకాపా మండల కన్వీనర్ కిట్టు మరియు ఎంపీపీ భర్త లుముంబా తదితరులు హాజరయ్యారు.అనంతరం పార్టీ కార్యకర్తలు మధ్య ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేలతలమారి అంపిరెడ్డి, రాజారెడ్డి, మండల గౌరవ అధ్యక్షుడు యూసుఫ్ బాషా,పల్లెదొడ్డి చంద్ర, వెంకటాపురం సర్పంచ్ రామంజి వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

: రజిని ట్రస్టు & రక్త బంధం

**ధర్మవరం మార్చి 04సూర్య న్యూస్** పట్టణం లో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం బుక్కరాసముద్రం చెందిన ఆర్.రామాంజనేయులు సహకారం తో ధర్మవరం రైల్వే



స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ మాట్లాడుతూ ఆర్ రామాంజనేయులు సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్ప దానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు నాగరాజు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు.ట్రస్ట్ సభ్యులు సురేష్. మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్న వాళ్లు 9391553146.9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగరాజు,జయప్రకాష్, జయశంకర తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకున్న

## ఆలూరు ఎక్సైజ్ పోలీసులు




**ఆలూరు (రూరల్) మార్చి 04 సూర్య న్యూస్:** ఆలూరు మండలంలోని ఎక్సైజ్ సీఐ లలితా బాయి ఎస్ఐ నవీన్ కుమార్ సమిష్టిగా దాడులు నిర్వహించి మండలంలోని సంఘాల గ్రామ సమీపంలో మొలగవల్లి గ్రామానికి చెందిన ఎరుకల కృష్ణ వద్ద నుండి 7 బాక్సుల కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు డిప్యూటీ కమిషనర్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించగా నిందితుడి వద్ద నుండి ఏడు బాక్సుల ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు లభించాయని , నిందితుడిని వెంటనే పట్టుకొని కేసు నమోదు చేసుకుని ద్విచక్ర వాహనాన్ని సైతం సీజ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పోలీసులు సోమేశ్ మాలవ్య సూర్యప్రకాష్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


# మౌజన్ కోగిలతోట సుభాన్ సాబ్ ఆకస్మిక మృతి...దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గ్రామస్తులు

### సున్ని జమాత్ కు మరియు దూదేకుల సంఘ ప్రజలకు ఎన్నో సేవలు చేసిన మౌజన్ కోగిలతోట సుభాన్ సాబ్

### పవిత్ర రంజాన్ మాసంలో రాత్రి తరావీ నమాజ్ చేసి పరమపదించిన మౌజన్ కోగిలతోట సుభాన్ సాబ్

**హొళగుంద మార్చి 04 సూర్య న్యూస్:** మౌజన్ కోగిలతోట సుభాన్ సాబ్ సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆకస్మికంగా మౌజన్ కోగిలతోట సుభాన్ సాబ్ మృతి చెందడంతో హొలగుంద గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మౌజన్ కోగిలతోట సుభాన్ సాబ్ ఎంతో సహనశీలి మృదుస్వభావి అందరితో నవ్వించి నవ్విస్తూ మాట్లాడుతూ ఉండేవాడని అలాంటి వ్యక్తి పవిత్ర రంజాన్ మాసంలో చనిపోవడం ఒక వంతు బాధ కలిగించిన, ఆయన ఆత్మకు మాత్రం ఆ అల్లాహ్ స్వర్గంలో చోటు కల్పించాలని సున్నీ జమాత్, అహ్లే హదీస్ జమాత్, దూదేకుల జమాత్ సభ్యులందరూ అల్లాను ప్రార్థించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కొంతమంది ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆయన లేని లోటు తమకు ఎంతో బాధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మౌజన్ కోగిలతోట సుభాన్ సాబ్ తన చిన్నతనం నుండే సున్ని మసీదులోనే ఉంటూ బాగోగులు చూసుకుంటూ మట్టి కుండ తో నీళ్లను మూసి మసీదు యొక్క మంచి చెడ్డలలో తమవంతుగా ఎన్నో సేవలను అందించారని అన్నారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలోని రాజా నగర్ కాలనీలో ఉంటున్న నూరుబాశు దూదేకుల సంఘం వారి ప్రతి ఇంట్లోనూ ఉన్న ఆడపిల్లలకు ఖురాన్ పఠణంనందు ప్రత్యేక తర్ఫీదును ఇచ్చి వారికి ఇస్లాం మతం లో ఉన్న





కట్టుబాట్లను సైతం నేర్పించి వారి ఆడపిల్లలకు ఇస్లాం మతం అనుసారంగా జీవించేలా నేర్పించిన ఓ మంచి గురువుగా, దైవ మార్గాన్ని చూపిన వ్యక్తిగా అందరి మన్ననలు చూరగొన్నారని అలాంటి వ్యక్తి నేడు పవిత్ర రంజాన్ మాసంలో మృత్యుఒడికి చేరటం తమను బాధించిన విషయంగా ప్రతి ఒక్కరూ ఆయన మృతదేహాన్ని చూసి కంటతడి పెట్టి మరి వారి కుటుంబ సభ్యులకు ఆ అల్లా ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో జరిగిన ఆయన అంతిమయాత్రకు మండల కేంద్రంలోనే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి వందల సంఖ్యలో ఆయన అభిమానులు మండల కేంద్రానికి చేరుకొని ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన మృతి మరియు ఆయన చేసిన సేవలు కొనియాడుతూ, ఆయన లేని లోటు ఏ ఒక్కరు తీర్చలేరని, ఆయన మృతదేహాన్ని చూడటానికి వచ్చిన చిన్న, పెద్ద, ముసలి ,ముతక, ముఖ్యంగా పెద్ద ఎత్తున మహిళలు వచ్చి కంటతడి పెట్టారు. అంతేకాకుండా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పవిత్ర రంజాన్ మాసంలో రాత్రి తరావీ నమాజ్ చేసి తమ దేహాన్ని అల్లా మార్గంలో విడిచిన మౌజన్ కోగితోట సుభాన్ సాబ్ తప్పక మోక్షం పొందుతారని సున్నీ జమాత్, అహ్లే హదీస్ జమాత్ దూదేకుల జమాత్ సభ్యులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# క్రీడాకారులను ప్రోత్సహించాలి

**పెద్దకడబూరు మార్చి04 సూర్య న్యూస్** మండల పరిధిలో ని బాపురం గ్రామంలో శ్రీశ్రీ గంగాభవాని రథోత్సవం (జాతర) సందర్భంగా బాపూరం గ్రామంలో పటాహస్తంగా క్రీడ





పోటీలు ఆర్గనైజర్లు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో ముఖ్య అతిథులుగా టిడిపి నేతలు రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ గంగాభవాని రథోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగా విషయమని వారన్నారు, క్రీడాకారులను ప్రోత్సహించాలి వీరందరికీ మేము ఎప్పుడు అండగా ఉంటామని, క్రీడాకారులకు మొదటి బహుమతి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి, రెండవ బహుమతి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బసలదొడ్డి ఈరన్న, డీల్లర్ నర్సప్ప,గణేష్,అంజి, మహాదేవ, మహేష్, కామవరం విరేష్ గౌడ్, నరసప్ప, హనుమంత్ రెడ్డి, సిపిఎం హనుమంతు, కామవరం బసిరెడ్డి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

### జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో

# జాప్యాన్ని నివారించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 04 సూర్య న్యూస్** జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా అందచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి



రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఎంహెఓ డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరూళ్ళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ జిలాని, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిపిఓ జమీవుల్లా, స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించి నిర్ణీత కాల వ్యవధిలోగా అందజేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిడ్డ పుట్టిన తర్వాత 21 రోజుల వ్యవధిలోపు డెలివరీ అయిన ఆసుపత్రిలోనే మెడికల్ ఆఫీసర్ నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో డెలివరీ అయిన కేసులు గ్యాప్ లేకుండా నిర్ణీత సమయంలోగా అప్లోడ్ చేసినందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను సూచించారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలతో హోమ్ డెలివరీలు, రిజిస్ట్రేషన్ నమోదులపై సమగ్ర సర్వే నిర్వహించి అప్డేట్ చేయాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఫారాలను ఆయా సచివాలయాల సెక్రటరీలకు స్వాధీనం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండడంతో పాటు సచివాలయాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ముఖ్య కూడలి ప్రదేశాలు, ప్రధాన కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు.

### గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను...

# పకడ్బందీగా నిర్వహించండి

**జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్**

**నంద్యాల మార్చి 04 సూర్య న్యూస్** ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్




కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం పాణ్యం మండలం, గగ్గటూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్స్‌యాక్షన్స్ డేటా ఎంట్రీ కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పాణ్యం మండలం గగ్గటూరు గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్స్ సాగుచేస్తున్న రైతు మిద్దె హుస్సేన్ పొలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలిస్తూ పంట దిగుబడి, ఖర్చు, మార్కెటింగ్, సబ్సిడీ విషయాలు అడిగి తెలుసుకున్నారు. మండల తాసీల్దార్, గ్రామ సర్పంచ్, తదితరులు జేసీ వెంట పాల్గొన్నారు.

### కొత్తూరు సుబ్బరామునికి 1 kg 50 గ్రా

# వెండిపడిగె వితరణ

**పాణ్యం మార్చి 04 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి 1 Kg 50 గ్రాములు వెండి నాగపడిగను



మార్చి 4వ తేదీ మంగళవారం భక్తులు వితరణ చేశారు. నంద్యాల పట్టణం రైతునగరంకు చెందిన గాధంశెట్టి శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 1 kg 50 గ్రాముల వెండి నీడపడిను ఆలయ అధికార అర్చక సిబ్బందికి అంద జేశారు. వారికి ఆలయ మర్యాదలతో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈకార్య మమునకు దాత కుటుంబ సభ్యులు, అర్చకులు, గణేష్ స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

# మహా ధర్నాను జయప్రదం చేయండి

**హొళగుంద మార్చి 04 సూర్య న్యూస్:** ఆశా వర్కర్లకు కనీస వేతనం రూపాయలు 26000 ఇవ్వాలని మార్చి 6న చలో విజయవాడ నందు మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపులో భాగంగా హొళగుంద గజ్జహళ్ళి పిహెచ్సి నందు డాక్టర్లు న్యూటన్, రాధమ్మలకు ఆశాలు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేయుచున్న ఆశ వర్కర్స్ కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి చేత శ్రమ దోపిడీ చేస్తున్నారని,ఇతర ఉద్యోగులు మాదిరిగా శ్రామిక మహిళలకు పిఆర్సి గాని ఇంక్రిమెంట్లు గానీ హెచ్ఆర్ఏ గాని టీఏడీఏలు గాని ఏమీ ఇవ్వకుండా డ్యూటీలు చేస్తున్నారని ఆరోపించారు .గత ప్రభుత్వం 2024 ఒప్పందం ప్రకారం కుటుంబ సంక్షేమ అధికారులు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీతో ఒప్పందం చేసుకున్న జీవోలను నేటికీ 11 మాసాలు అవుతున్న రాష్ట్ర వైద్య శాఖ మంత్రి నిర్లక్ష్య ధోరణి చేయడం సరైనది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాట్యూటీ అయిదు లక్షల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ జీతంలో సగం ఇవ్వాలని






62 సంవత్సరాల వయస్సు వరకు ఆశ వర్కర్లను రిటైర్మెంట్ చేయకుండా ఉండాలని కోరారు.రాజకీయ వేధింపులు ఆపాలని తదితర డిమాండ్ల సాధనకై మార్చి 6న ఆశ వర్కర్ల డిమాండ్ల సాధనకై చలో విజయవాడ మహా ధర్నాకు ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఆశలు సలోమీ, మహాలక్ష్మి , ఫాతిమా, శ్వేతా, సిద్ధలింగమ్మ ,బసమ్మ, గజ్జహళ్ళి ఆశ వర్కు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

### చెవిరెడ్డి....తప్పుడు ఆరోపణలు చేయడం

# మానుకోవాలి- చెవిరెడ్డి పై టిడిపి శ్రేణులు

**మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు మార్చి 04సూర్య న్యూస్:** తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని చిన్నగొట్టిగల్లు మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాజీ



ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మీడియా సమావేశాన్ని ఏర్పాట్లు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని పై పోరాడి గెలిచే సత్తా లేకనే వారి ఆడవాళ్లు పై ఆరోపణలు చేయడం నీకు అలవాటుగా మారిందని అన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భూకబ్జాలు, ఇసుక మాఫియా, అక్రమ రవాణాలు, తుడా నిధుల గోల్ మాల్ లు వంటి నీ అవినీతి బాగోతాలన్నీ ప్రజలందరికి తెలుసు కాబట్టే ఈ సారి జరిగిన ఎన్నికల్లోప్రజలందరూ నిన్ను ఘోరంగా ఓడించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నీ ఓటమిని నీవు ఒప్పుకోలేకనే మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నావని ప్రజలందరికీ అర్థమైంది అన్నారు. నీ హయాంలోనే అభివృద్ధి జరిగిపోయి ఉంటే... ఇంకా సిమెంట్ రోడ్లు ఎందుకు వేయాలి? ఇంకా అభివృద్ధి పనులకు ఎందుకు శ్రీకారం చుట్టాలి? అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఎదురు ప్రశ్నలు వేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబంకులపై మీరు చేస్తున్న కుట్రపూరితమైన రాజకీయాలను మానుకోకపోతే, తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన చెవిరెడ్డి భాస్కర్ ని ఘాటుగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ రాజగోపాల్ నాయుడు రఫీ ఎర్రయ్య నాయుడు వెంకీ రమణ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై

# చర్యలు తీసుకోవాలి

**అమలాపురం డిఎస్పీకి ఫిర్యాదు చేసిన మున్సిపల్ 7వ వార్డ్ కౌన్సిలర్ గండి దేవి హారిక**

**కోనసీమ బ్యూరో/ అమలాపురం మార్చి04 సూర్య న్యూస్:** వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై అమలాపురం డిఎస్పి కి మున్సిపల్ 7వ వార్డ్ కౌన్సిలర్ గండి దేవి హారిక



స్వామి ఫిర్యాదు చేశారు. ఈ నెల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజులో భాగంగా వైయస్సార్సీపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పవన్ కళ్యాణ్ పై జనసైనికులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అమలాపురం డి.ఎస్.పి కి మున్సిపల్ కౌన్సిలర్ గండి దేవి హారిక ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్య సమాజం సిగ్గుపడేలా మాట్లాడుతూ ఎదుట వారిపై అనిచిత వ్యాఖ్యలు చేస్తున్న ఇటువంటి నాయకులను న్యాయస్థానాలు కఠినమైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పడాల శ్రీదేవి, గొల్లకోటి విజయలక్ష్మి, తిక్క రాణి సీనియర్ నాయకులు సోద చిన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, ఉప సర్పంచ్ కంకిపాటి వీరబాబు, సఖిలే చిట్టిబాబు, తూము రమేష్, చాట్ల మంగతాయారు, ఆకెటి శీను, ఆకేటి వెంకన్న, గొల్లకోటి వెంకటేష, వంగా నాయుడు, సూరపరెడ్డి సురేష్, ఈలి హేమంత్, ఆకుల నాగ శ్రీను, అప్పన్న వెంకటేశ్వరరావు తదితర నాయకులు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# మోసపోయాము..చేయండి న్యాయం..!

**సి.బెళగల్ మార్చి 04 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక కెనరా బ్యాంకులో బ్యాంక్ మిత్రగా పనిచేస్తున్న కంబదహాల్ గ్రామానికి చెందిన హరి కుమార్ రెడ్డి అనే వ్యక్తి కెనరా బ్యాంకులో గల అకౌంట్ దారులను



ఘరానా మోసం చేశాడని రైతులకు, వ్యాపారస్తులకు, ఎక్కువ వడ్డీ ఏరా చూపి దాదాపుగా ఐదు కోట్ల రూపాయలను మోసం చేసి కనిపించకుండా పోయారని మోసపోయిన వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన వ్యక్తుల వివరాలు బోయ శ్రీరాముడు,రాఘవరెడ్డి కే మాలన్న ఓంకారం, గొల్ల రంగస్వామి, కే నాగన్న, లక్ష్మన్న,నరసింహా గౌడ్, నరసింహుడు, ఎస్ నరసింహుడు, కే నాగన్న, కె శ్రీనివాసులు, డి జయరామిరెడ్డి,వి తిరుమలరెడ్డి ఎల్లారెడ్డి తదితరులు. ఫిర్యాదుదారులు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై తిమ్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదును విచారిస్తామని తెలియజేశారు. మండలంలోని ప్రజల యొక్క గుసల గుసల మేరకు హరికుమార్ రెడ్డికి ముగ్గురు వ్యక్తులు అజ్ఞాతంగా ఉండి ఈ మోసం చేశారని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు.

### విద్యార్థులు పదిలో ఉత్తీర్ణత

# సాధించేలా చదవాలి

**ప్రజ్ఞ వికాసం పదో తరగతి మోడల్ పరీక్షలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత**

**ఆలూరు (రూరల్) మార్చి 04 సూర్య న్యూస్:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞ వికాసం' పదో తరగతి మోడల్ పరీక్షల్లో




ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత కార్యక్రమం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఉమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుజాత మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలపై అవగాహన కోసం, పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళన చెందకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై శ్రద్ధ వహించి మంచి మార్కులు సాధించాలని చెప్పారు. పరీక్షలు రాసేటప్పుడు ఏమాత్రం భయం వద్దన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఏదైనా సాధించాలన్నా పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ఉన్నత చదువుల్లో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరయ్య ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్,హనుమంతు,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## గూళ్యం గాదిలింగేశ్వర తాత భక్తులకు అన్నదాన కార్యక్రమం

**హొలగుంద మార్చి 04 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక వర బసవేశ్వర దేవాలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు ఏర్పాటు చేశారు. గూల్యం గాదిలింగేశ్వర స్వామి జోడులతోత్సవాలకు వెళ్లే





భక్తుల సేవా కార్యక్రమాలు వరబసవేశ్వర దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపి, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వరబసవేశ్వరుడికి ఆకు పూజ, కుంకుమార్చన, బిల్వర్చన, మహా మంగళ హారతి తదితర పూజలను గావించి వచ్చిన భక్తులకు నైవేద్య ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో తమ కలలను సాకారం చేసుకోండి-ఎమ్మెల్యే పులివర్తి నాని

**పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన వైనం...మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ సత్యనారాయణ**

**చిన్నగొట్టిగల్లు మార్చి 04 సూర్యన్యూస్:** విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే పులివర్తి నాని విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, కూటమి శ్రేణులు సంయుక్తంగా విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన వరవడలను సృష్టిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపి మేనిఫెస్టోలో చెప్పిన విదంగా ప్రతి విద్యార్థికి సంక్షేమ పథకాలను అందిస్తారని అన్నారు. ఇప్పటికే నాణ్యమైన యూనిఫామ్, బూట్లు బ్యాగులు పుస్తకాలు నోట్బుక్లు వంటి వగైరాలను ప్రభుత్వం పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసారు. పరీక్ష సమయంలో





విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రినిఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేసినట్లు తెలిపారు. పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణతను సాధించి తమ ఉజ్వల భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె భారతి, రెడ్డప్ప రెడ్డి హరినాథ నాయుడు నాయకులు మోహన్ రెడ్డి మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ స్కూల్ కమిటీ చైర్మన్ కరీముల్లా, నీటి తీరువ సంఘం అధ్యక్షుడు ఉల్లగడ్డ శ్రీనివాసులు, చిట్టిబాబు నాయుడు, రఫీ, ఎర్రయ్య నాయుడు, రమణ, మల్లికార్జున, వెంకీ రాజగోపాల్ నాయుడు, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయం 2.0పై విస్తృతంగా

# అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం** : నవోదయం 2.0పై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం అనంతపు రం కలెక్టరేట్ లో



ప్రొహి బిషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమానికి సం బంధించిన కళాజాత ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని, నవోదయం 2.0పై నెల రోజులపాటు కళాజాత ద్వారా నాటుసారాపై అవగాహన కల్పించాలన్నారు. ఇందులో అధికారులు అందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, సిఐలు జయనాథ్, సత్యనారాయణ, ఎస్ఐలు జాకీర్ హుస్సేన్, కృష్ణారెడ్డి, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువుల రేకు పాయింట్ ను

# తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

**అనంతపురం** : అనంతపురం పరిధిలోని ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ వద్దగల ఎరువులకు సంబంధించిన రేకు పాయింట్ ను మంగళవారం జాయింట్ కలెక్టర్ శివ్



నారాయణ్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఎరువులను ఏ విధంగా రేకు పాయింట్ నుంచి వాహనా ల్లోకి మారుస్తున్నారో, ఆ వాహనములు ఎక్కడికి వెళు _న్నాయో మరియు రేకు పాయింట్ ద్వారా ఎరువుల సరఫరా ఏ విధంగా రిటైల్ ఎరువుల దుకాణాలకు మరియు రైతు సేవ కేంద్రాలకు పంపుతున్నారు వ్యవసాయ అధికారులు మరియు మార్క్ఫెడ్ వారిని జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే రైలు ద్వారా వచ్చిన ఎరువుల క్వాంటిటీ కాంపోనెంట్ వారీగా చెక్ చేసి కరెక్ట్ గా వాటిని నిర్ణీత ప్రాంతాలకు రవాణా చేయాలన్నారు. ప్రతి వాహనానికి వే బిల్, స్టాక్ వివరములు తెలుపు ఇన్వాయిస్ బిల్లు ఖచ్చితంగా ఇచ్చి ఎటువంటి అపోహలకు దారి ఇవ్వకుండా చూసుకోవాలన్నారు. అలాగే రేకు పాయింట్ దగ్గర అన్లోడింగ్ జరుగుతున్నప్పుడు మరియు ప్రతికూల వాతావరణ పరిస్థితుల తగినట్లుగా ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఆ తరువాత అవేజ్ ఫర్టిలైజర్స్ గోదామును జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అక్కడ వివిధ డీలర్లకు సంబంధించిన ఎరువులను ఏ విధంగా స్టోరేజ్ చేస్తున్నారు, స్టోరేజ్ కి ఎంత మేరకు చార్జీలు వసూలు చేస్తున్నారు అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టాకు వివరముల తెలుపు రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు నవీకరణ చేస్తూ పక్కాగా నిర్వహించాలని జెసి ఆదేశించారు. అలాగే మార్క్ఫెడ్ వారికి రైతు సేవా కేంద్రాలలో కూడా ఫర్టిలైజర్స్ రైతుల వినియోగానికి అవసరమైన విధంగా అందుబాటులో ఉండేటట్లు చూసుకోవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రవి కుమార్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ పెన్నేశ్వరి, రాప్తాడు మరియు బుక్కరాయసముద్రం మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## కెనడా మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను

## మర్యాద పూర్వకంగా కలిసిన పుట్టపర్తి

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి** : కెనడా సాంస్కృతిక భౌగోళికా మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాద పూర్వకంగా



కలిశారు. విజయవాడ లో అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం అసెంబ్లీ హాల్ కు విచ్చేసిన కెనడా సాంస్కృతిక మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను ప్రత్యేకంగా కలిశారు. భారతీ యుల గొప్ప తనాన్ని, భారతీ యుల సాంస్కృతిక సంప్రదా యాలు ఎంతో బాగుంటాయని ఈ సందర్భంగా కెనడా మాజీ మంత్రి పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో తన భావాలు పంచుకున్నారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా దర్శనార్థం నా నియోజకవర్గానికి రావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. 2025 నవంబర్ లో జరిగే శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ శత జయంతోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కెనడా మాజీ మంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రపంచవ్యాప్తంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మానవాళికి అందిస్తున్న వైద్యం ,విద్య ,త్రాగునీటి వంటి సేవలను ఎమ్మెల్యే కెనడా మాజీ మంత్రికి వెల్లడించారు. పుట్టపర్తి ప్రాంతానికి తప్పకుండా విచ్చేస్తానని సత్యసాయిబాబా గారు అంటే తనకు ఎంతో ఇష్టమని కెనడా మాజీమంత్రి ఎమ్మెల్యేతో పేర్కొన్నారు.

## రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీలను గడువులోపు...

# నాణ్యతగా పరిష్కరించాలి

**నియమ నిబంధనల ప్రకారం రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 04 సూర్య న్యూస్** రెవెన్యూశాఖకు సంబంధించి వచ్చే అర్జీలను గడువులోపు నాణ్యతగా



పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం వెల్దుర్తి తహాశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి సంబంధించి వెల్దుర్తి మండలంలో మాత్రం సర్వే కి సంబంధించిన అర్జీల పరిష్కారం గడువు దాటడం తో కలెక్టర్ సర్వేయర్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.. సర్వేయర్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, సంజాయిషీ అడగాలని కలెక్టర్ కర్నూలు ఆర్ డి ఓ ను ఆదేశించారు... రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సులకి సంబంధించిన వివరాలు గ్రామాల వారీగా లేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. నివేదికలను సక్రమంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో రెవెన్యూ సర్వీస్ లకి సంబంధించి ఇంటిగ్రేటెడ్ సర్వీస్ లకు సంబంధించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లో 85 గడువు దాటి



ఉన్నాయని, ఈ అంశం పై సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను, ఫోన్ ద్వారా డిఆర్వో ను ఆదేశించారు.పీజీఆర్ఎస్ కి సంబంధించి ఒక అర్జీ విలేజ్ సర్వేయర్ లాగిన్ లో చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉండడం గమనించి వెంటనే ఆ విలేజ్ సర్వేయర్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు...పీజీఆర్ఎస్ కి సంబంధించి అర్జీల వివరాలపై వీఆర్వో లకు పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.వెల్దుర్తి మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గ్రామంలో రీ సర్వే పనులు ఏ విధంగా జరుగుతున్నాయి? గ్రౌండ్ ట్రూతింగ్ పనులు మొదలు పెట్టారా? రోజుకి ఎన్ని ఎకరాలు రీ సర్వే చేస్తున్నారు? ఎన్ని రోవర్లు ఉన్నాయి?ఎన్ని టీమ్ లు ఉన్నాయి? గ్రౌండ్ వ్యాలిడేషన్ కి ఎంత సమయం పడుతోంది? రీ సర్వే సమయంలో రైతులకు ముందుగానే నోటీసులు ఇస్తున్నారా?? అనే విషయాలను కలెక్టర్



తహాశీల్దార్, మండల సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది గదులను పరిశీలిస్తూ ఎంతమంది వీఆర్వోలు ఉన్నారు? కార్యాలయంలో సిబ్బంది ఎంతమంది ఉన్నారు అని కలెక్టర్ తహాశీల్దార్ ను ఆరా తీశారు. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వద్ద ఉన్న మ్యూటేషన్ రికార్డ్స్ ను పరిశీలిస్తూ, ప్రతి మ్యూటేషన్ కు పక్కగా ఫైళ్లు నిర్వహించాలని,పి జి ఆర్ ఎస్ కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్%అశీశీ% నమోదు చేసుకోవాలని, రికార్డ్స్ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ గారి వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మండల తహసిల్దార్ చంద్రశేఖర వర్మ, ఎంపీడీవో సుహాసిని, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

# జన్మదిన వేడుకలు

**హొళగుంద మార్చి 04 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నందు వైకాపా కన్వీనర్ షఫీవుల్ల ఆధ్వర్యంలో ఆలూరు తాలూకా ఎమ్మెల్యే విరుపాక్షి పుట్టినరోజు





వేడుకలను కార్యకర్తలు నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ షఫి వుల్ల కార్యకర్తలు మాట్లాడుతూ ఆలూరు తాలూకా అభివృద్ధి కోసం ఎంతో శ్రమ పడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, చాకలి శేఖర్, వైకాపా కార్యకర్తలు బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఎల్లార్తి గ్రామంలో మండలంలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు షేక్షావలి శేషావలి తాతల దర్గా దగ్గర ఉన్న అనాధలకు వృద్ధులకు అన్నదానం మరియు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేసి విరుపాక్షి ఇలాగే మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఎల్లార్తి దర్గాలకు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి రామకృష్ణ ,మృత్యుంజయ, శేసి, దాదావలి ,సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో...

# విద్యార్థులకు ఇంగ్లీష్ నైపుణ్య పరీక్ష

**అనంతపురం** : అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం మరియు కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంగ్లీష్ అసెస్ మెంట్ టెస్ట్ ను నిర్వహిం చారు. ఈ పరీక్ష ద్వారా II & III B.Tech విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్ ను అంచనా వేసే ప్రయత్నం చేశారుఈ కార్యక్రమానికి వీసా గ్లోబల్ & అబ్రాడ్ ఫోకస్ సంస్థల డైరెక్టర్లు శ్రీ ఎన్ .రాజ్ కుమార్, శ్రీమతి S. అపర్ణ, అలాగే కంపెనీ ప్రతినిధులు శ్రీ ప్రవీణ్, శ్రీ ఫిలిప్స్ హాజరయ్యారు. విద్యార్థులకు కార్పొరేట్ రంగం మరియు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలను మెరుగుపర్చు కోవడం ఈ కార్యక్రమ లక్ష్యం.ఈ కార్యక్రమాన్ని కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ శ్రీమతి బి . వహీదా పర్వీన్ నిర్వహించారు. ఈ పరీక్షలో సుమారు 730 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్త జన సంద్రంలో శ్రీ సిద్దేశ్వర, శ్రీ శరణ గాదిలింగేశ్వర జోడి

# రథోత్సవం

**హలహర్వి మార్చి 04 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గూళ్యం గ్రామంలో గురుశిష్యులైన శ్రీ సిద్దేశ్వర,శ్రీ శరణ గాదిలింగేశ్వర జోడి రథోత్సవం మంగళవారం భక్తుల జయజయ





ధ్వనుల మధ్య రమణీయంగా సాగింది.ఈ సందర్భంగా గూళ్యం గ్రామంలో ఉదయం నుంచి సిద్దేశ్వర స్వామి, గాదిలింగేశ్వర వారికి జలాభి షేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, పం చామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహిం చారు. ఆంధ్ర,కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనార్థమై తరలివచ్చారు.వచ్చే భక్తులకు అన్నదానం, మంచినీరు,వసతి సౌకర్యాలు మెడికల్ క్యాంపులు ఈఓ రాధాకృష్ణ ఆలయం ఏర్పాటు చేశారు.సాయంత్రం 6 గంటలకు కదిలిన రథచక్రాలు భక్తుల జయజయ ధ్వనుల మధ్య సాయంత్రం 6.30 గంటలకు గాదిలింగేశ్వర స్వామి ఆలయం నుంచి గురుశిష్యుల జోడు రథాలు ముందుకు కదిలాయి.భక్తులు రథాలపై అరటి పండ్లు,పూలను విసరుతూ భక్తిని చాటుకున్నారు.అలాగే గౌరవయ్యల నృత్య ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది.డీఎస్పి బి వెంకటరమణ,సీఐ వెంకట చలపతి,ఎస్ఐ చంద్ర ఆధ్వర్యంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.ప్రత్యేకంగా టిడిపి ఎంపీ బస్తీపాటి పంచలింగాల నాగరాజు,ఆలూరు ఇంఛార్జి వీరభద్ర గౌడ్ ప్రత్యేకంగా విశేషా పూజలు నిర్వహించారు.దాతల అన్నదాన కార్యక్రమాలు నిట్రవట్టి,హాలహర్వి,బాపురం గ్రామస్తులు,బాపురం నుంచి గూళ్యంకు వెళ్లే రహదారిలో భక్తులకు అన్నదానం,మజ్జిగ, మంచి నీటిని అందిస్తూ ఆకలి తీర్చారు.ఏటా రథోత్సవానికి హాజరయ్యే భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు.గూళ్యం సర్పంచ్ ఉలిగమ్మ ఆధ్వర్యంలో ప్రజలకు మంచినీటి సరఫరా చేశారు.వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి అర్ధగేరి శ్రీనివాసులు,మండల అధ్యక్షులు రామారెడ్డి,వైఎస్సార్సీపి మండల కో-కన్వీనర్ మల్లికార్జున,యూత్ నాయకులు గంగాధర,గోపాల్,కృష్ణ,లింగప్ప,శేఖన్న,,తదితరులు భక్తులకు వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వీఆర్వో ఈరన్న,పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు ఎమ్మెల్సీ ఫలితాలు ప్రత్యక్ష నిదర్శనం

**అవనిగడ్డలో కూటమి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు**

**అవనిగడ్డ మార్చి 04సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ఎమ్మెల్సీ ఫలితాలు ప్రత్యక్ష నిదర్శనం అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయోత్సవ సంబరాలు కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సారథ్యంలో నియోజకవర్గంలో కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ విశ్రమించకుండా ఆలపాటి గెలుపు కోసం కృషి చేశారన్నారు.జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు మాట్లాడుతూ ఆలపాటి గెలుపు బాధ్యతలు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ తన భుజ స్కందాలపై వేసుకొని కూటమి నాయకులతో సమిష్టిగా కృషి చేశారన్నారు. ఆలపాటి గెలుపు కోసం పని చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఈ విజయం అంకితం అన్నారు. బీజేపీ నియోజకవర్గ కో



కన్వీనర్ తుంగల వెంకటగిరి మాట్లాడుతూ కూటమి సమిష్టి విజయాల పరంపర కొనసాగుతోందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల అభిమానంతో మరో ఇరవై ఏళ్ళు కూటమి బలంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో యువత ఓట్లతో గెలిచారని చెప్పే వారికి సరైన సమాధానంగా విద్యావంతులు కూడా కూటమి పక్షాన ఉన్నారని ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయన్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కటికల వసంత్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, కూటమి నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, మండలి రామ్మోహనరావు, బండే రాఘవ, మండలి శివప్రసాద్, మెగావత్ గోపీ, బచ్చు మల్లికార్జునరావు, బచ్చు రాఘవయ్య, చెన్ను శివాజీ, కంచర్ల ఆనంద్, యలవర్తి చిన్నా, కొండవీటి పాండురంగారావు, ముళ్లపూడి శ్రీను, బచ్చు రమణ, గుడివాక రామాంజనేయులు, కూనపరెడ్డి చంద్రశేఖర్, బచ్చు మురళి, కమ్మిలి సుబ్రహ్మణ్యం, కొట్టే విజయ్, తండు గంగాధర్, షేక్ బాబావలి తదితరులు పాల్గొన్నారు.